AKANDA BHOOMI RNI : APTEL/2022/84042
అఖండ భూమి
ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో అఖండ భూమి తెలుగు దినపత్రికకు జిల్లా ఇన్చార్జులు నియోజకవర్గం ఇన్చార్జిలో మండల రిపోర్టర్లు కావలెను
పూర్తి వివరాలకు సంప్రదించండి

అఖండ భూమి చీఫ్ ఎడిటర్
ఫోన్ నెంబర్స్ 9440912389, 9490315559

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 279, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 18-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## నేను ఎందుకు అరెస్ట్ అయ్యానో మీకు తెలుసా?: కేజ్రీవాల్



మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బీజేపీపై మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు.

ఢిల్లీ : మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బీజేపీపై మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. మేం అందిస్తున్న ప్రజా సంక్షేమాన్ని **మిగతా 2లో**

## షేక్ హసీనాపై అరెస్టు వారెంట్.. నవంబర్ 18లోగా ఆమెను అరెస్టు చేయండి




బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారెంట్ జారీ అయింది.

ఆ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఈ వారెంట్ ఇచ్చింది.

ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారెంట్ జారీ అయింది. ఆ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఈ వారెంట్ ఇచ్చింది.నవంబరు **మిగతా 2లో**

## బీసీలకు కవచం 'రక్షణ చట్టం'.. ఏపీ మంత్రులు




- బీసీ రక్షణ చట్టం విధివిధానాలపై సమావేశమైన మంత్రులు
- సమావేశంలో పాల్గొన్న 8 మంది బీసీ మంత్రులు, హోం మంత్రి వంగలపూడి అనిత
- బీసీల గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం

ఆంధ్ర ప్రదేశ్ లో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు **మిగతా 2లో**

## నాకు స్ఫూర్తినిచ్చిన వ్యక్తి ఎంజీఆర్

నేను ఆరాధించే గొప్ప నాయకుడు ఎంజీఆర్: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

నేడు అన్నాడీఎంకే 53వ వార్షికోత్సవం

ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా పార్టీ శ్రేణులకు పవన్ శుభాకాంక్షలు

మరోసారి ఎంజీఆర్‌పై తన అభిమానాన్ని చాటుకున్న జనసేనాని

ఎంజీఆర్ పేదల అభ్యున్నతికి కట్టుబడ్డ మహానేత అంటూ పవన్ ప్రశంస

అన్నా డీఎంకే పార్టీ 53వ వార్షికోత్సవం సందర్భంగా.. ఆ పార్టీ నాయకత్వానికి, నేతలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.



అన్నా డీఎంకే పార్టీ 53వ వార్షికోత్సవం సందర్భంగా.. ఆ పార్టీ నాయకత్వానికి, నేతలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా ఎంజీఆర్, జయలలిత ఫొటోలను షేర్ చేసి ఓ పోస్ట్ చేశారు. 1972, అక్టోబర్ 17న పురచ్చి తలైవర్ గా పిలుచుకునే ఎంజీఆర్ అన్నాడీఎంకే ను స్థాపించారని, ఆయన కృషితో ఈ పార్టీ తమిళనాట తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగిందన్నారు. తాను అత్యంత గౌరవంగా చూసే నాయకుల్లో ఎంజీఆర్ ఒకరని తెలిపారు. పేదల అభ్యున్నతికి కట్టుబడి, ప్రతి వ్యక్తి గౌరవంగా జీవించే హక్కు ఉందని భరోసా ఇచ్చారన్నారు. ఆయన దూరదృష్టిపాలన, **మిగతా 2లో**

## సిక్స్ పాలసీలు సరే.. సిక్స్ పథకాలు ఎక్కడ..?



- ఏపీలో కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు.
- ఎన్నికల ముందు పథకాల పేరుతో మభ్యపెట్టి.. అధికారం చేపట్టాక ఆ హామీలను అమలు చేయడం లేదన్నారు.
- 'నిన్నటి క్యాబినెట్ మీటింగ్‌లో సూపర్ సిక్స్‌లో ఒక్క సిక్స్ గురించి అయినా చర్చిస్తారు.

అమరావతి, : ఏపీలో కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ముందు పథకాల పేరుతో మభ్యపెట్టి.. అధికారం చేపట్టాక ఆ హామీలను అమలు చేయడం లేదన్నారు. గురువారం విజయవాడలో **మిగతా 2లో**

## కేంద్రానికి చంద్రచూడ్ లేఖ.. తదుపరి సీజేఐగా సంజీవ్ ఖన్నా

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా పేరును కొలీజియం సిఫార్సు చేసింది.

ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై. చంద్రచూడ్ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకి లేఖ రాశారు.



ఢిల్లీ: సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా పేరును కొలీజియం సిఫార్సు చేసింది. ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై. చంద్రచూడ్ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకి లేఖ రాశారు. లేఖలో సంజీవ్ ఖన్నా పేరును తదుపరి సుప్రీం కోర్టు సీజేఐగా ప్రతిపాదించారు. ఇక.. నవంబర్ 10వ తేదీన **మిగతా 2లో**

## హరియాణా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

**గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో ప్రమాణం చేయించారు.**

హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.



చండీగఢ్: హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 చోట్ల బీజేపీ గెలుపొందింది. గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు హాజరయ్యారు.సీఎంతోపాటు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. **మిగతా 2లో**

## 'బీఆర్ఎస్ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది'



- కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలను బంద్ పెట్టిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క నిప్పులు చెరిగారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరను బంద్ పెట్టారంటూ హరీశ్ రావు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలా నాసి రకం చీరలిచ్చి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచిందో అందరికీ తెలుసన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలను బంద్ పెట్టిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధి, **మిగతా 2లో**

## ఈ చిట్టి నాయుడు మనకు ఓ లెక్క కాదు

**సీఎం రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడం.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.**

**సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్లపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు**

**రేవంత్ లోపభూయిష్ట విధానాలతో విద్యార్థులకు ఇబ్బందులు: కేటీఆర్**



సీఎం రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడం.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. గుంపు మేస్త్రీ అంటే కట్టేతోడు..కానీ ఇతను కూల్చేటోడు అని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర సదస్సులో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. పోరాటమనేది బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఏమీ కదన్నారు. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు లాంటి వాళ్ళతోనే కొట్లాడినోళ్ళం, ఈ చిట్టి నాయుడు మనకు ఓ లెక్క కాదని ఫైర్ అయ్యారు. నదులు ఎక్కడ ఉన్నాయో, విప్రో చైర్మన్ ఎవరు తెలియని వ్యక్తి రేవంత్ రెడ్డి.. అలాంటి వ్యక్తి మనకు సీఎం కావడం మన దౌర్భాగ్యమన్నారు. నేడు రాష్ట్రంలో ఏ వర్గం వారికి కష్టం వచ్చిన తెలంగాణ భవన్ హక్కున చేర్చుకుంటుంది.. వారికి అండగా ఉంటుందని తెలిపారు.జీవో 29 వల్ల గ్రూప్ 1 అభ్యర్థులు ఆందోళన **మిగతా 2లో**

## పతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

కొమురం భీమ్, వాల్మీకి సీఎం రేవంత్ రెడ్డి నివాళులు

తెలంగాణ మంత్రి మండలిసమావేశానికి తేదీ ఖరారైంది. ఈనెల 23వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరుగనుంది.

హైడ్రా కు ఫుల్ పవర్స్ వచ్చాయి

మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. .

**తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారు**





తెలంగాణ మంత్రి మండలిసమావేశానికి తేదీ ఖరారైంది. ఈనెల 23వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరుగనుంది.హైడ్రాకు చట్టబద్ధత, అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఈ కేబినెట్ భేటీలో చర్చించనున్నారు. ఇదిలా ఉండగా.. హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్)కు ఫుల్ పవర్స్ వచ్చాయి. హైడ్రా చట్టబద్ధతపై ప్రశ్నించేవారికి ఆర్డినెన్స్‌తో చెక్ పెట్టారు. జీహెచ్ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేసిన విషయం తెలిసిందే.అయితే ఆర్డినెన్స్‌కు కొనసాగింపుగా జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం హైడ్రాకు అధికారాలను బదాలయిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిషోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఓఆర్ఆర్, హైడ్రా పరిధిలో మున్సిపల్ చట్టం ప్రకారం ప్రభుత్వం అధికారాలను బదాలయించింది. దీంతో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు, రోడ్లు, పార్కులు, జీహెచ్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులను పరిరక్షించడానికి హైడ్రాకు పూర్తి అధికారాలు వచ్చాయి. ఫలితంగా ఇక నుంచి నోటీసులు జారీ చేయడం, మౌఖిక ఆదేశాలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన భవనాలను కూల్చేయడానికి, సీజ్ చేయడానికి **మిగతా 2లో**

## టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సజ్జలను విచారించిన మంగళగిరి పోలీసులు



- 2021లో టీడీపీ కార్యాలయంపై దాడి
- సజ్జలకు నోటీసులు జారీ చేసిన పోలీసులు
- మంగళగిరి పోలీసుల ఎదుట హాజరైన సజ్జల 2921

టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ కీలక నేత, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మంగళగిరి రూరల్ పోలీసులు నేడు విచారించారు. ఈ కేసులో సజ్జలకు పోలీసులు నిన్న నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దాంతో సజ్జల ఇవాళ మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. సజ్జలను ప్రశ్నించిన అనంతరం మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ, టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సజ్జలను ప్రశ్నించామని వెల్లడించారు. ముందుగా సిద్ధం చేసుకున్న 38 ప్రశ్నలు అడిగామని తెలిపారు. సజ్జల తాము అడిగిన చాలా **మిగతా 2లో**

## టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సజ్జలను విచారించిన మంగళగిరి పోలీసులు

ప్రశ్నలకు గుర్తు లేదంటూ సమాధానమిచ్చారని సీఐ వివరించారు. గత ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి సలహాదారుగా ఉన్నారు... మా వద్ద ఉన్న ఆధారాలతో ఆయనను ప్రశ్నించాం అని వెల్లడించారు. ఫోన్ అడిగినా సజ్జల ఇవ్వలేదని తెలిపారు. మొత్తమ్మీద విచారణకు సజ్జల రామకృష్ణారెడ్డి సహకరించలేదని సీఐ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు వ్యతిరేక ధోరణిలో సమాధానాలు ఇచ్చారని పేర్కొన్నారు. టీడీపీ ఆఫీసుపై దాడి జరిగిన రోజున తాను అక్కడ లేనని బదులిచ్చారని సీఐ వెల్లడించారు. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఉన్నట్టు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. మూడు నెలలుగా ఈ కేసును దర్యాప్తు చేస్తున్నామని, దర్యాప్తు దాదాపు చివరి దశకు వచ్చిందని అన్నారు. చాలామంది నిందితులు కోర్టుల ద్వారా రక్షణ పొందారని, దాంతో కేసు విచారణ వేగంగా జరగడంలేదని వివరించారు. నిందితులను అరెస్ట్ చేస్తే విచారణ త్వరగా పూర్తవుతుందని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐడీకి అప్పగించిందని, అధికారిక ఉత్తర్వులు రాగానే కేసు దర్యాప్తు ఫైళ్లను సీఐడీకి అప్పగిస్తామని వెల్లడించారు.

## 'బీఆర్ఎస్ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది'

మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క నిప్పులు చెరిగారు.గురువారం మీడియాతో మాట్లాడిన సీతక్క.. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరను బంద్ పెట్టారంటూ హరీశ్ రావు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలా నాసి రకం చీరలిచ్చి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచిందో అందరికీ తెలుసన్నారు. తమ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు బతుకమ్మ చీరలకు మించిన ఆర్థిక ప్రయోజనాలను కల్పిస్తున్నామని తెలిపారు. బతుకమ్మ చీరలకు గత ప్రభుత్వం ఏడాదికి రూ.300 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, కానీ ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తూ వారకి ఆర్థిక స్వేచ్ఛ కల్పిస్తున్నామని తెలిపారు. నిన్నటి దాకా 98.50 కోట్ల మంది ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించారని, ఈ పథకం కోసం తమ ప్రజా ప్రభుత్వం ఏకంగా రూ.3,325 కోట్లు ఖర్చు చేస్తోందని సీతక్క తెలిపారు.

## సిక్స్ పాలసీలు సరే.. సిక్స్ పథకాలు ఎక్కడ..?

మీడియాతో మాట్లాడిన వైఎస్ షర్మిల.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.వైఎస్ షర్మిల కామెంట్స్ యధావిధిగా..'నిన్నటి క్యాబినెట్ మీటింగ్‌లో సూపర్ సిక్స్‌లో ఒక్క సిక్స్ గురించి అయినా చర్చిస్తారు. ఒక్కటైనా అమలు చేస్తారని అనుకున్నాం. మహిళలకు శుభవార్త చెప్తారని అనుకున్నాం. ఉచిత సిలిండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఈ రెండూ లో బడ్జెట్ స్కీమ్‌లు. వీటిని అమలు చేస్తారని భావించాం. కానీ, ఎక్కడా వాటిని ప్రస్తావించలేదు. బాబు సూపర్ సిక్స్‌లు గాలికి కొట్టుకు పోయాయి. కొత్తగా సిక్స్ పాలసీలు వచ్చాయి. కొత్త పరిశ్రమలు వస్తే మంచిదే. పెట్టుబడులు రావాలి. ఉద్యోగాలు రావాలి. రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తామన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జాబ్ ఫస్ట్ అనేది తమ నినాదం అని సీఎం చంద్రబాబు చెప్పారు.' అని షర్మిల గుర్తు చేశారు.

సందేహం వ్యక్తం చేసిన షర్మిల..

'మాటలన్నీ బాగానే చెప్పారు. కానీ, ఇక్కడే బిలియన్ డాలర్ల ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇవన్నీ అమలు చేసే చిత్తశుద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందా? 2014లో పెద్ద పెద్ద పథకాలు అన్నారు. అమరావతిని సింగపూర్ అన్నారు. 3%ణ% గ్రాఫిక్స్ చూపించారు. అప్పుడు చెప్పిన వాటికి, ఇప్పుడు చెప్పిన వాటికి తేడా లేదు. పాత సినిమాకి కొత్త టైటిల్ పెట్టారు. చంద్రబాబు చెప్తుంటే ఈ కథ ఎక్కడో విన్నట్లుంది అనిపించింది. పాత గిఫ్ట్ కొత్త బాక్స్‌లో ఇస్తున్నారు. ఇవి అమలు అవుతాయా లేదా అనే అనుమానాలు ఉన్నాయి.' అని సందేహం వ్యక్తం చేశారామె.

ఆ నినాదం మంచిదే..

'సీఎం చంద్రబాబును ఒక విషయంలో స్వాగతిస్తున్నాం. జాబ్ ఫస్ట్ అనే నినాదం మంచిదే. రాష్ట్రంలో నిరుద్యోగం తారా స్థాయిలో ఉంది. ఉద్యోగాలు లేక వలసలు పోతున్నారు. గత 10 ఏళ్లుగా పరిశ్రమలు లేక యువత వలసలు వెళ్ళింది. రాష్ట్రానికి నిరుద్యోగం అతి పెద్ద సమస్య. నిన్న చంద్రబాబు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు 50 లక్షల మంది ఉన్నారు. ఈ లెక్కన బాబు చెప్పినట్లు ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తే..5 ఏళ్లలో 20 లక్షలు ఇస్తారు. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల కల్పన జరిగితే మిగతా వాళ్ల సంగతి ఏంటి..? ఉద్యోగాలు అని గతంలో మోడీ బీజేపీ ప్రభుత్వం కూడా మోసం చేసింది. 20 కోట్ల ఉద్యోగాలలో మనకు ఎన్ని వచ్చాయి ? ఒక్క ఉద్యోగం ఇవ్వని మోడీకి ఎందుకు చంద్రబాబుకు మద్దతు ఇస్తున్నారు ? రాష్ట్రంలో మీరు ఇచ్చే 20 లక్షలకు తోడు మరో 30 లక్షల ఉద్యోగాలు మోడీ ఇవ్వాలి. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు డిమాండ్ చేయాలి. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఇద్దరు కలిసి కూర్చొని ఉద్యోగాల కల్పన పై వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.' అని షర్మిల డిమాండ్ చేశారు.

## బీసీలకు కవచం 'రక్షణ చట్టం'.. ఏపీ మంత్రులు

ఆ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు స్పష్టం చేశారు. ఈ చట్టం రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు రక్షణ కవచంలాంటిదని అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న అన్ని అంశాలనూ సీఎం చంద్రబాబు అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని వారు స్పష్టం చేశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మూడో బ్లాక్‌లో నిర్వహించిన బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనపై నిర్వహించిన తొలి సమావేశంలో బీసీ సామాజికవర్గానికి చెందిన 8 మంది మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎస్.సవిత, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ సహా హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు.తొలుత బీసీ రక్షణ చట్టం ఆవశ్యకతను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వివరించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కరవైందని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు బలైపోతున్న బీసీల దుస్థితిని మీ కోసం బస్సు యాత్రలో సీఎం చంద్రబాబునాయుడు, యువ గళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ స్వయంగా పరిశీలించారన్నారు. బీసీలను ఆదుకోవాలని నిర్ణయించి.. బీసీ డిక్లరేషన్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రకటించారన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. ఇటీవలే చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేశారన్నారు. ఆదరణ వంటి పథకాల అమలుకు నిర్ణయం తీసుకున్నారని మంత్రి సవిత తెలిపారు. ఇదే సమయంలో బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చర్యలు చేపట్టారన్నారు. కులపరంగా, వ్యక్తిగతంగా దూషించినప్పుడు చర్యలు తీసుకునేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారని మంత్రి అభిప్రాయపడ్డారు.

## నేను ఎందుకు అరెస్ట్ అయ్యానో మీకు తెలుసా?: కేజ్రీవాల్

అడ్డుకునేందుకే తనని అరెస్ట్ చేయించిందని మండిపడ్డారు.వచ్చేదాది ప్రారంభంలో ఢిల్లీలో 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా 'జన్ సంపర్క్' పేరిట కేజ్రీవాల్ తన ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో తమ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమాన్ని అడ్డుకునేందుకు బీజేపీ పన్నిన రాజకీయ కుట్రలో భాగంగా తన అరెస్ట్ జరిగిందన్నారు. పనిలో పనిగా తన అరెస్ట్,ఐదునెలల జైలు జీవితంపై గురించి ప్రజల్లోకి వెళ్లేలా ఓ లేఖను సిద్ధం చేసినట్లు చెప్పారు. 'నేను ఒక లేఖను సిద్ధం చేశాను. మా కార్యకర్తలు ఆ లేఖతో ఢిల్లీలో ప్రతి ఇంటికీ వెళతారు. నన్ను ఎందుకు అరెస్టు చేశారనేది ఈ లేఖ చెబుతుంది. కొందరు చెప్పినట్లు అవినీతి వల్ల కాదు, ఢిల్లీ ప్రజల కోసం మేము చేస్తున్న పనిని ఆపడానికి' బీజేపీ చేసిన ప్రయత్నమేనని అన్నారు.ఆప్ కార్యకర్తలు ఈ లేఖతో ఢిల్లీ అంతటా ఇంటింటా ప్రచారం చేస్తారు. తన ఐదు నెలల జైలు జీవితం వెనుక అసలైన కారణాల్ని వివరించి వారికి లేఖను అందిస్తాం. మరోసారి ఆప్ కొనసాగేలా ఓటర్లను కోరనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారం అక్టోబర్ 29 వరకు కొనసాగుతుందని చెప్పారు. ఢిల్లీలో గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌ని విజయపథంలో నడిపించిన తాను ఎప్పుడూ అవినీతికి పాల్పడలేదని పునరుద్ఘాటించారు. 'కేజ్రీవాల్ అవినీతి చేయలేరని అందరికీ తెలుసు. ఢిల్లీవాసుల కోసం ఉచిత విద్యుత్, ఉచిత నీరు, మొహల్లా క్లినిక్‌లు, నాణ్యమైన ప్రభుత్వ పాఠశాలల కోసం మేం చేస్తున్న అభివృద్ధిని ఆపాలని కోరుకున్నారు కాబట్టే అరెస్ట్ చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే, వారు చేసే మొదటి పని ఏంటో తెలుసా? మీకు అందించే ఉచిత విద్యుత్తును నిలిపివేయడం. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను నాశనం చేయడం, దీర్ఘకాలిక కరెంట్ కోతలతో మిమ్మల్ని ఇబ్బంది పెడతారు' అంటూ ఢిల్లీ ప్రజలను ఉద్దేశిస్తూ కేజ్రీవాల్ ప్రసంగం చేశారు.

## షేక్ హసీనాపై అరెస్టు వారెంట్.. నవంబర్ 18లోగా ఆమెను అరెస్టు చేయండి

18లోగా ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరు పరచాలని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం తన ఆదేశాల్లో పేర్కొన్నారు.రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. తర్వాత నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాకు వ్యతిరేకంగా ఐసీటీకి 60 ఫిర్యాదులు అందాయి. వాటిపై ట్రైబ్యునల్ ఇటీవల దర్యాప్తు ప్రారంభించింది. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెను బంగ్లాదేశ్‌కు రప్పిస్తామని, ఆమెపై అరెస్టు వారెంట్లు జారీ చేస్తామని ఐసీటీ నూతన ప్రాసిక్యూటర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆమెను స్వదేశానికి రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయిన సంగతి తెలిసిందే. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది. ఆగస్టు 5న పదవి నుంచి దిగిపోయి భారత్‌కు చేరుకున్న తర్వాత బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు.ఇదిలా ఉంటే.. హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం అన్ని యత్నాలు చేస్తందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ గతంలో పేర్కొంది.

# పతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

హైడ్రాకు పూర్తి అధికారాలు వచ్చాయని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.జల్ జంగల్ జమీన్ నినాదంతో రాచరికం, దొరతనంపై పోరాడుతూ ఆదివాసీ గోండుల వీరత్వాన్ని చాటి ఆత్మగౌరవ పోరాటాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన విప్లవవీరుడు కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు.ఈ నేపథ్యంలోనే గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా సంస్కృత ఆదికవి, రామాయణ మహాకావ్య రచయిత మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రామాయణాన్ని మహా కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నతులు మహర్షి వాల్మీకి అని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారిక సాంస్కృతిక కార్యక్రమంగా నిర్వహిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. ఈ క్రమంలోనే కొమురం భీమ్, వాల్మీకి చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు ఉన్నారు.మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశించే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు.విద్యావంతుల నుంచి నిరక్షరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు సీఎం. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు.విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. మల్లన్నసాగర్, వేములఘాట్‌లో ఏం జరిగిందో గుర్తుతెచ్చుకోవాలన్నారు. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి.. తాము పేదలను ఖాళీ చేయించటం లేదని సీఎం తెలిపారు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా తాను వస్తానని సీఎం రేవంత్ అన్నారు. మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి.. మెరుగైన జీవితం ఇవ్వాలనే ఈ ప్రాజెక్ట్ తలపెట్టామన్నారు.

ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్..

ఇదే సమయంలో ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, కిష్టాపూర్ ఎక్కడికైనా.. సెక్యూరిటీ లేకుండా తానువ స్తానని అన్నారు. విపక్ష నేతలు కూడా రావాలని సవాల్ విసిరారు. అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిద్దామన్నారు. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలనేదే తమ ఆలోచనగా చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మూసీ బాధితులను ఆదుకోవడం కోసమే ఈ ప్రాజెక్టు చేపట్టామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మూసీ నరకకూపంగా మారిందన్నారు. మురికి కూపం నుంచి పేదలను కాపాడాలనేదే తమ యోచనగా పేర్కొన్నారు. మూసీ 300 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుందని.. సర్వమతాలకు ప్రతీక మూసీ నది అని చెప్పుకొచ్చారు సీఎం. వేల సంవత్సరాలుగా నదుల పక్కనే నాగరికత పెరిగిందన్నారు.నదుల పక్కన ఉన్న నగరాల్లోనే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని సీఎం పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవనం కోసం 5 కన్సల్టెన్సీ సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. ఈ కన్సల్టెన్సీ సంస్థలతో ప్రభుత్వం కుదుర్చుకున్నది కేవలం రూ.141 కోట్లు మాత్రమేనని సీఎం చెప్పారు. రూ.141 కోట్ల ఒప్పందాన్ని రూ. లక్షన్నర కోట్లు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నో సమస్యలు.. ఎన్నో వెతలు..

విషతుల్యమైన మూసీ జలాలలతో నల్లగొండ ప్రజలు ఎంతో బాధపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ జలాలతో పండిన పంటలు ప్రమాదకరమని నిపుణుల నివేదికలు చెబుతున్నాయన్నారు. చెరువులు, నాలాలు ఇప్పటికే కబ్జాకు గురై ముంపు సమస్య పెరిగిందన్నారు. ఇటీవల వరదల్లో ముంబై, బెంగళూరు, చెన్నై, విజయవాడలో ఏం జరిగిందో చూశారని గుర్తు చేశారు. చినుకుపడితే చాలు.. హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోందన్నారు. 'రోడ్లపై పడిన వర్షపునీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా?.. అలాగే రోడ్లపై ఉండాలా? అని సీఎం ప్రశ్నించారు. వరదలు వచ్చి ట్రాఫిక్‌జామ్ అయినప్పుడు ప్రజలు ప్రభుత్వాన్ని తిట్టడం లేదా? వరదలు వచ్చి నగరం మునిగిపోతే అప్పటికప్పుడు ఏమైనా చేయగలుగుతామా? హైదరాబాద్ సర్వనాశనమై పోతుంటే రాజకీయాలే ముఖ్యమా? మూసీ పునరుజ్జీవనంపై అపోహలు సృష్టిస్తున్నారు మూసీ సుందరీకరణ కాదు.. పునరుజ్జీవనం ప్రాజెక్ట్. సుందరీకరణ అనే పదం ఎక్కడి నుంచి తెచ్చారు..' అంటూ విపక్ష నేతల తీరుపై సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు.

అలా చేస్తే ఆ ప్రాజెక్టును ఆపేస్తా..

'మల్లన్నసాగర్, కొండపోచమ్మ వద్దని ప్రజలు అడ్డుకోలేదా? ప్రజలను బలవంతంగా ఖాళీ చేయించి ప్రాజెక్టులు నిర్మించ లేదా? మూసీ సుందరీకరణకు ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల మూడునెలలపాటు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు ఉంటానంటే కావాల్సిన వసతులు అన్నీ కల్పిస్తాం. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆపేస్తాను' అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పంటలకు కల్పించే కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు.'వన్ నేషన్ వన్ ట్యాక్స్, వన్ నేషన్ వన్ ఎలక్షన్, వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్, వన్ నేషన్ వన్ మార్కెట్' అంటూ ఊదరగొట్టే కేంద్ర ప్రభుత్వం 'వన్ నేషన్.. వన్ ఎమ్ఎస్పీ' అని ఎందుకు ఇవ్వడం లేదని ఇవాళ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. గుజరాత్ పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.8,257 చెల్లిస్తున్న కేంద్రం ప్రభుత్వం తెలంగాణ పండిస్తున్న పత్తికి మాత్రం రూ.7,521 మాత్రమే చెల్లించడం దుర్మార్గం అన్నారు. గుజరాత్‌కు ఒక నీతి, తెలంగాణకు మరో నీతా?అని ప్రశ్నించారు. పత్తికి కేంద్రం చెల్లించే మద్దతు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఎందుకు ఉందని నిలదీశారు. 'వై నాట్ వన్ నేషన్.. వన్ ఎంఎస్పీ' అని ప్రశ్నించారు.

# నాకు స్ఫూర్తినిచ్చిన వ్యక్తి ఎంజీఆర్

సంక్షేమ అభివృద్ధే తమిళనాడును దేశంలో అత్యంత సంపన్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలబెట్టిందన్నారు. ఆయన నాయకత్వం తక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా.. స్థిరమైన పురోగతికి బలమైన పునాది వేసిందన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ఆయన నిబద్ధత శాశ్వత వారసత్వంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. ఎంజీఆర్ పాలన తనకెప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉందని, అలాగే ఉంటుందని తెలిపారు.అసాధారణమైన నాయకత్వంతో.. ఎంజీఆర్ దార్శనికతను పురచ్చి తలైవిగా పిలుచుకునే జయలలిత ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు పవన్ కల్యాణ్. జయలలిత పరిపాలనలో ఎంజీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా ప్రజల్లో అమ్మగా శాశ్వతమైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. అమ్మ క్యాంటీన్లతో ప్రజల ఆకలిని తీర్చిన అన్నపూర్ణగా నిలిచిపోయారని, పొరుగు రాష్ట్రాలతో సామరస్య సంబంధాలను పెంపొందించడంలో ఆమె చేసిన కృషి, తెలుగు భాషపట్ల ఆమెకున్న గౌరవం ఎప్పటికీ మరచిపోలేనివన్నారు. పళనిస్వామి, పన్నీర్ సెల్వం సైతం అన్నాడీఎంకే కోసం ఎనలేని కృషి చేశారన్నారు. జయలలిత మరణం తర్వాత పన్నీర్ సెల్వం సీఎంగా బాధ్యతలు చేపట్టి ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించాలని, ఆమె అడుగుజాడల్లో ఇప్పటికీ నిజాయితీగా నడుస్తున్నారన్నారు.తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజా ఆకాంక్షలను తీర్చడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో అన్నాడీఎంకే మరిన్ని శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తమిళ భాష, సంస్కృతి పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని, తమిళుల అలుపెరగని పోరాట పటిమ అంటే గౌరవమని చెప్పారు.నేడు అన్నాడీఎంకే 53వ వార్షికోత్సవం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ నాయకత్వానికి, సభ్యులకు, ఎంజీఆర్ అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ నటుడు ఎంజీఆర్‌పై జనసేనాని మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో పవన్ ప్రత్యేకంగా చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాల వైరల్ అవుతోంది."ఏఐఏడీఎంకే పార్టీ నాయకత్వానికి, సభ్యులకు, మద్దతుదారులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అక్టోబరు 17, 1972న 'పురట్చి తలైవర్' తిరు ఎంజీ రామచంద్రన్ ద్వారా పార్టీ స్థాపించబడింది. తమిళనాడులో అన్నాడీఎంకే శరవేగంగా బలీయమైన రాజకీయ శక్తిగా అవతరించింది. నేను అత్యంత గౌరవంగా భావించే నాయకుడు ఎంజీఆర్. పేదల అభ్యున్నతికి కట్టుబడి, ఎవరూ ఆకలితో ఉండకూడదని, ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కు ఉందని భరోసా ఇచ్చిన మహనీయుడు. ఎంజీఆర్‌ను అందరిలో ప్రత్యేకంగా ఉంచేది ఆయన దూరదృష్టిగల పాలనే. అభివృద్ధితో సంక్షేమాన్ని సమతుల్యం చేయాలనే అతని నమ్మకం తమిళనాడును దేశంలోని అత్యంత సంపన్న రాష్ట్రాలలో ఒకటిగా మార్చింది. ఎంజీఆర్ నాయకత్వ ప్రధాన లక్షణం కేవలం తక్షణ అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, స్థిరమైన పురోగతికి బలమైన పునాది వేయడం. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండింటికీ ఆయన నిబద్ధత శాశ్వత వారసత్వంగా మిగిలిపోయింది. ఇది వ్యక్తిగతంగా నాకు స్ఫూర్తినిస్తూనే ఉంది. అసాధారణమైన నాయకత్వంతో ఎంజీఆర్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లిన 'పురట్చి తలైవి' జయలలిత ఈ వారసత్వాన్ని మరింత సుస్థిరం చేశారు. ఆమె పరిపాలన ఎంజీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా ప్రజలలో 'అమ్మ'గా శాశ్వతమైన గౌరవాన్ని పొందింది. పొరుగు రాష్ట్రాలతో సామరస్యపూర్వక సంబంధాలను పెంపొందించడంలో ఆమె చేసిన కృషి అభినందనీయం. తెలుగు భాష పట్ల ఆమెకున్న గౌరవం ప్రశంసనీయం. తమిళనాడు ముఖ్యమంత్రిగా పురట్చి తలైవి సెల్వి జయలలిత మరణ సమయంలో, ఆ తర్వాత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించిన వారు ఆమె అడుగుజాడల్లో నిజాయితీగా నడుస్తున్నారు. జనసేన పార్టీ తరపున ఈ ముఖ్యమైన సందర్భంగా అన్నాడీఎంకేకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, రాష్ట్రాన్ని అభివృద్ధి, శ్రేయస్సు ఉన్నత శిఖరాల వైపు నడిపించడం వంటి వారసత్వాన్ని పార్టీ కొనసాగించాలని నేను కోరుకుంటున్నాను. తమిళ భాష, సంస్కృతి పట్ల నాకు ప్రత్యేక గౌరవం ఉంది. తమిళుల అలుపెరగని పోరాట పటిమపై కూడా నాకు ఎప్పటినుంచో గౌరవం. ఈ సందర్భంగా తిరువళ్లువర్ ఆత్మ సిద్ధులు, సాధువులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని జనసేనాని తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# ఈ చిట్టి నాయుడు మనకు ఓ లెక్క కాదు

చెందుతున్నారని, గ్రూప్ 1 అభ్యర్థుల కోసం అశోక్ నగర్ పోదామని అనుకుంటే అశోక్ నగర్ చుట్టూ పోలీసులు ఉన్నారని తెలిపారు. గ్రూప్ 1అభ్యర్థులే తెలంగాణ భవన్ కు వచ్చారు.. వారికి అండగా బీఆర్ఎస్ ఉంటుందన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకీ మూటలు తీసుకుని పోతుండు.. ఇప్పటి వరకు 25 సార్లు ఢిల్లీ పోయిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. తులం బంగారం ఏమైంది అన్నందుకు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే.. రాష్ట్రంలో మూసీ పేరుతో పేదల ఇండ్లు కూల్చుతుంటే బీజేపీ మౌనంగా ఉంటుందన్నారు.

కాంగ్రెస్, బీజేపీల పైన బీఆర్ఎస్ పోరాడాలి

రాష్ట్రంలో బీజేపీ మరింత ప్రమాదకరమైన పార్టీ.. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీల పైన బీఆర్ఎస్ పోరాడాలని, ప్రతి జిల్లాలో బీఆర్ఎస్వీ సదస్సు పెట్టుకోవాలని, కమిటీలు వేసుకోవాలని సూచించారు. నా కంటే అద్భుతంగా మాట్లాడే నాయకులు బీఆర్ఎస్వీలో ఉన్నారని, మీడియా ప్రభుత్వానికి కొమ్ము కాస్తోందన్నారు. అందుకే సోషల్ మీడియాలో మనం యాక్టివ్ గా ఉండాలన్నారు.

ప్రతి కాలేజీలో బీఆర్ఎస్వీ జెండా, బ్యానర్ ఉండాలి

రాష్ట్రంలో ప్రతి కాలేజీలో బీఆర్ఎస్వీ జెండా, బ్యానర్ ఉండాలన్నారు. ఆ విధంగా విద్యార్థులు పోరాటం చేయాలని, అప్పుడు విద్యార్థి ఉద్యమాల నుంచి వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలుస్తున్నామనే ధీమానే మనల్ని కొంప ముంచిందన్నారు. మేము అంతే ధీమాలో ఉండడంతో ఓడిపోయామన్నారు. చిన్న చిన్న పొరపాట్లు చేశాం, వాటిని సవరించుకుందాం, ప్రజలకు దగ్గర అవుదాం విద్యార్థి నాయకులదే భవిష్యత్, బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్, కేటీఆర్ దో కాదు మన అందరిదీ. ఇంకో 50 నుంచి 75 ఏళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని పిలుపునిచ్చారు.సమస్య ఏదైనా సీఎం రేవంత్ రెడ్డిపై ట్వీట్ల విమర్శలు సంధించడం నిత్యకృత్యంగా పెట్టుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి రేవంత్ ఢిల్లీ పర్యటనపై విమర్శలు ఎక్కుపెట్టారు.సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల వల్ల పైసా పనిలేదు.. రాష్ట్రానికి రూపాయి లాభం లేదని సెటైరికల్ కామెంట్లతో విరుచుకుపడ్డారు. 10 నెలల్లో 25 సార్లు 50రోజుల పాటు పోను 25 సార్లు, రాను 25 సార్లు, నీ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్ జూబ్లీ కూడా చేస్తివని, తట్టా మట్టి తీసింది లేదు కొత్తగా చేసింది అసలే లేదని విమర్శించారు. అయినను పోయి రావాలె హస్తినకు అంటూ మండిపడ్డారు.అన్నదాతల అరిగోసలు.. గాల్లో దీపాల్లా గురుకులాలు..కుంటుపడ్డ వైద్యం..గాడి తప్పిన విద్యా వ్యవస్థ..అయినను పోయి రావాలె హస్తినకు అని, మూసీ పేరుతో , హైడ్రా పేరుతో పేదోళ్ల పొట్టలు కొట్టి 420 హామీలను మడతపెట్టి మూలకు వేసి అయినను పోయి రావాలె హస్తినకు అంటూ కవితాత్మక విమర్శలు చేశారు. పండగలు పండగల్లా లేవని, ఆడబిడ్డల చీరలు అందనేలేదని, అవ్వాతాతలకు అనుకున్న పింఛను లేదని, తులం బంగారం జాడనే లేదని, స్కూటీలు లేవు, కుట్టు మిషిన్లు లేవని, అయినను పోయి రావాలె హస్తినకు అంటూ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్లను కేటీఆర్ తప్పుబట్టారు. సీఎం రేవంత్ లోపభూయిష్ట విధానాలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పరీక్షలు రాస్తామో, రాయలేమోనన్న బాధలో వారున్నారని చెప్పారు.తెలంగాణ భవన్‌లో భారాస విద్యార్థి విభాగం ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ ప్రభుత్వ విధానాలతో రైతులు, యువకులతో పాటు అందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నవంబర్ 5న ధర్నా చేస్తున్నామని ఆటో డ్రైవరు చెప్పారన్నారు. కష్టపడి కట్టుకున్న ఇళ్లను కూల్చివేస్తున్నారని కొంతమంది వచ్చి ఫిర్యాదు చేశారని కేటీఆర్ తెలిపారు.

## కేంద్రానికి చంద్రచూడ్ లేఖ.. తదుపరి సీజేఐగా సంజీవ్ ఖన్నా

సీజేఐ చంద్రచూడ్ పదవీకాలం ముగియనుంది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తర్వాత సుప్రీంకోర్టులో రెండో అత్యంత సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా.భారత ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ చేసిన అనంతరం సంప్రదాయం ప్రకారం రెండో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని వారసుడిగా తదుపరి సీజేఐగా నామినేట్ చేస్తారు. సీజేఐ చేసిన సిఫార్సును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 9, 2022న భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. సీజేఐగా ఆయన పదవీకాలం నవంబర్ 10తో ముగుస్తుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు 65 సంవత్సరాల వయస్సులో పదవీ విరమణ చేస్తారు.

### ఎవరీ జస్టిస్ సంజీవ్ ఖన్నా?

జస్టిస్ సంజీవ్ ఖన్నా 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కాంప్లెక్స్‌లోని జిల్లా కోర్టులలో ప్రాక్టీస్ చేశారు. అనంతరం ఢిల్లీ హైకోర్టు, ట్రిబ్యునళ్లలో ప్రాక్టీస్ కొనసాగించారు. ఖన్నా ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా కూడా



పనిచేశారు. 2004లో ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెరిటరీకి స్టాండింగ్ కౌన్సెల్ (సివిల్)అయ్యారు. ఢిల్లీ హైకోర్టులో క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ , అమికస్ క్యూరీగా పనిచేశారు. 2005లో ఢిల్లీ హైకోర్టుకు అదనపు న్యాయమూర్తి , 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆయన ప్రస్తుతం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ గవర్నింగ్ కౌన్సెల్ సభ్యుడుగా ఉన్నారు. ఆయన భాగమైన సుప్రీం ధర్మాసనం.. వివాదాస్పద సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌ను నిర్మాణాన్ని ఆమోదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దును సమర్థించిన, ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని రద్దు చేసిన రాజ్యాంగ ధర్మాసనాల్లో సంజీవ్ ఖన్నా ఉన్నారు.

## హరియాణా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగియడంతో పంచ్‌కులాలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే విస్తృత సమావేశం జరగనుంది. దీనికి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారు. జమిలి ఎన్నికలు, జనగణన, ఉమ్మడి పౌర స్మృతి తదితర కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నాయి. బీజేపీకి, ఎన్డీయే పార్టీలకూ మధ్య సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయవచ్చని, ఇదే సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది.

ఎన్నికల ఫలితాలు..

రాష్ట్రంలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ 48, కాంగ్రెస్ 37 సీట్లలో గెలుపొందాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేసింది. 90 స్థానాల్లో 67.9 శాతం పోలింగ్ నమోదైంది. గెలుపొందిన సీనియర్ నేతల్లో నయాబ్ సింగ్ సైనీతో పాటు, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా, నేత అనిల్ విజ్ (అంబలా కాంట్), శ్రుతి చౌదరి (తోషమ్), అర్జున్ చౌతాలా తదితరులు ఉన్నారు.

### కాఫీ మొక్కల రిఫిల్లింగ్ బకాయిలు
## రూ.5.19 కోట్లు విడుదల ఏడి అశోక్



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 17. (అఖండ భూమి ):** పాడేరు డివిజన్ 11 మండలాల్లోని కాఫీ తోటల్లో మొక్కల రిఫిల్లింగ్కు సంబందించిన బకాయిలు రూ.5.19 కోట్లు విడుదల అయినట్లు ఐటీడీఏ కాఫీ విభాగం ఏడి అశోక్ తెలిపారు. మొత్తం 12,999 ఎకరాలలో పాడైన కాఫీ మొక్కల స్థానంలో కొత్తవి నాటరని అన్నారు. వీరికి ఎకరాకు 4 వేలు చొప్పున చెల్లించ వలసి ఉంది.క్షేత్ర స్థాయిలో లబ్ధిదారుల నుంచి బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డులు సేకరించి ఎకరాకు 4వేలు చొప్పున త్వరలో జమ చేస్తామన్నారు.

### భార్యను చంపిన కేసులో
## భర్త అరెస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 17. (అఖండ భూమి ):** అల్లూరి జిల్లా హుకుంపేట మండలం మఠం గన్నేరుపుట్టులో ఇటీవల భార్యను చంపిన కేసులో భర్త ఎల్. కేముందును పోలీసులు బుధవారం అరెస్ట్ చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు తెలిపారు. భార్య పనసంత ఇద్దరు పిల్లలతో ఉంటున్నాడు. భార్య వేరొకరితో తప్పుడు మార్గంలో వెళ్తుందని మందలించాడు. అయినా మార్పు రాకపోవడంతో ఈ నెల 13న నరికి హత్య చేసాడు.మూడు రోజులు గాలించి నిందుతుడిని పట్టుకొని అరెస్ట్ చేశామన్నారు.

### రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు
## చోద్యం ముగ్గురు విద్యార్థులు ఎంపిక




**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 17 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో గల చోద్యంప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు16-10-2024న దేవరాపల్లిలో జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీలలో. ఫుట్బాల్ ఆటలో. పి గీతిక. సెపాక్ తక్రా ఆటలో. వై రేవతి. టి మనోజ్. రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు. పి ఈ టి కుందూరు నూకరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా. హెచ్ఎం.పీ శ్రీనివాసు. స్కూల్ చైర్మన్.పి సత్తిబాబు. సిహెచ్ రమణ. వరప్రసాద్. వాసు. నాగరాజు. బోధనేతర సిబ్బంది. విద్యార్థినీ విద్యార్థులు. వీరికి అభినందనలు తెలియజేశారు

## ప్రభుత్వ నిబంధనల మేరకే ఇసుకను లబ్ధిదారులు తరలించాలి
### కొయ్యూరు తహసిల్దార్ కుమారస్వామి వెల్లడి



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)అక్టోబర్ 17:** ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు గృహ వినియోగదారులు వాగులు వద్దనుండి ఇసుకను తరలించాలి తప్పితే వ్యాపారాలు చేసేందుకు ఇసుకను తరలిస్తే అలాంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొయ్యూరు తాసిల్దార్ కుమారస్వామి అన్నారు గురువారం తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గృహ వినియోగదారులు ఇసుకను తరలించేటప్పుడు వంతెనల సమీపం నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుకను తరలించకూడదని అలా తరలిస్తే వంతెనలుకు ప్రమాదం ఉందని ఆయన అన్నారు ముఖ్యంగా ఈ నెల 15 నుండి వచ్చే నెల రెండవ తేదీ వరకు భూ సర్వేలపై గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు వీటిలో గతంలో జరిగిన సర్వేల్లో ఎటువంటి తప్పులు దొర్లిన అలాంటి వాటిపై దరఖాస్తులు స్వీకరిరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ముఖ్యంగా మండల కేంద్రానికి మారుమూలప్రాంతాల నుండి వివిధ పనులపై ప్రజలు వస్తుంటారని వారందరికీ మెరుగైన సేవలు అందించేందుకు అందరి అధికారులు సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు.

### గొర్రెలు, మేకలకు ఉచితముగా
## నట్టల నివారణ మందులు పంపిణీ



**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 17 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో 16-10-2024 నుండి31-10-2024 వరకు అన్ని గ్రామాలలోని గొర్రెలు, మేకలకు ఉచితముగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయబడునని గొలుగొండ ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు . రాంబాబు తెలియజేశారు. నట్టల నివారణ ద్వారా జీవాలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పిల్లలలో మరణాల రేటు తగ్గుతుందని, శరీర బరువు పెరుగుదల రేటు కూడా వృద్ధి చెందుతుందని కావున గొర్రెల పెంపకందారులందరూ మీ గ్రామ రైతు సేవా కేంద్రం లోని పశు సంవర్ధక సహాయకులను గాని పశు వైద్య శాల ను గాని సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు . ఈ సందర్భంగా గొలుగొండ మండలంలో కోమిరా గ్రామంలో ఈ నట్టల నివారణ మందు పంపిణి ని జిల్లా డిప్యూటీ డైరెక్టర్. చందక నరసింహులు. ప్రత్యేకంగా వచ్చి పర్యవేక్షించారు . ఈ కార్యక్రంలో గొలుగొండ పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, కృష్ణా దేవి పేట పశువైద్యాధికారి డాక్టర్ శిరీష, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కర్రి నాయుడు, పశు సంవర్ధక అసిస్టెంట్ అనూష గొర్రెల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు

## స్పందించిన ఎక్సైంజ్ శాఖ అధికారులు.. సీపీఐ







**వెల్దుర్తి అక్టోబర్ 17 (అఖండ భూమి) :** మండల కేంద్రంలోని గుడి బడి మధ్య ఏర్పాటు చేసిన వైన్ షాప్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేపర్ ప్రకటనతో స్పందించిన ఎక్సైంజ్ అధికారులు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేపర్ ప్రకటన వచ్చిన వార్తలు చూసి స్పందించిన ఎక్సైంజ్ శాఖ అధికారులు తక్షణమే ఆ షాపుని తీసివేసి మరొక చోటికి మారుస్తామని హామీ ఇవ్వడం జరిగింది మండలంలో ఎక్కడ కూడా గుడికి బడికి మసీదుకి దగ్గరలో ఎక్కడ కూడా వైన్ షాపులు అనుమతి ఇవ్వమని హామీ ఇవ్వడం జరిగింది గ్రామాల్లో పట్టణాలలో నాటు సారా కల్తీ కల్లు అరికట్టాలని ఎక్సైజ్ శాఖ సిఐ .మంజుల మేడం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు. కలిసి వినతిపత్రం ఇచ్చారు

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**అఖండ అక్టోబర్ 17 (అఖండభూమి):** ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని స్థానిక శాఖా గ్రంధాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని గ్రంధపాలకుడు జి. రామాంజి నాయక్ మరియు సాహితీవేత్త , శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి అందాలతో పరవశిస్తుంటే కొమ్మ పై క్రౌంచ పక్షుల జంట నేల కూలగా తల్లడిల్లిపోయి పక్షులు విలవిలలాడగా శోకం శ్లోకమై నేలపై ప్రవహించిన కరుణ రసం పలికిన శ్లోకములో కుదిరిన చందస్సు రామచరిత పునాది పలికేను అక్షర రూపంలో మనసులో శ్లోకమే మళ్లీమళ్లీ ధ్వనించే బ్రహ్మ సభలో శాంతిని దూరం చేస్తుంటే సర్వము తెలిసిన బ్రహ్మ చిరునవ్వులతో నీవు పలికిన శ్లోకం నా సంకల్పమే రామాయణ సృష్టికి అది నిదర్శనం వినిపించే రామకథ రహస్యాల మర్మము భూమండలం సజీవంగా నిలిచినంతవరకు పర్వత నదులు ప్రవహించినంత కాలం రామాయణ కావ్యము జనులు కీర్తిస్తారని అభయం ఇచ్చి ఆశీర్వదించే పంపె చతుర్ముఖుడు మానవ జీవితాన్ని సంస్కరించేందుకు మహా కావ్య ఫల సంపదనందించే కరుణ రసముతో మానవ కల్యాణము జరిపించే సకల గ్రంథములకు అది దేవతగా నిలిచే అమ్మానాన్నల అనురాగం పెంపొందించే అన్నదమ్ముల అనుబంధం ఆదర్శంగా నిలిచే భార్యాభర్తల అనుబంధం మురిపించేజీవ కారుణ్య భావాలతో కావ్యము మెరిపించే అని రామాయణ



రచించిన వాల్మీకి మహర్షి బోధనను కొనియాడారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, షేక్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులుగా కురిసిన వర్షాలకు
# దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ అధికారి కే నీరజ






**త్రిపురాంతకం అక్టోబర్ 17 అఖండ భూమి:** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన ప్రస్తుత0 సాగు చేస్తున్న పంటలలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు

1. ప్రస్తుతము వరి పంట పెరుగుదల దశలో వుంది .పంట ముంపుకు గురైతే నీటిని వీలైనంత త్వరగా బైటికి పంపాలి.ఎకరానికి 30 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ పై పాటుగా వేయాలి.

2. వరిలో పాము పొడ తెగులు ఎక్కువగా వచ్చే అవకాశం వుండి. దీని వలన ఆకులపై పాము పొడ ఆకరములో మచ్చలు ఏర్పడి మొక్కలు ఎండిపోతాయి. దీని నివారణకు ప్రొపికొనజోల్ 1 మీ లీ లేదా వాలిడమైసిన్ 2 మీ లీ లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి .

3. వరిలో అగ్గి తెగులు శోకటానికి ఎక్కువ ఆస్కారము వుంది . దీని నివారణకు ట్రైసైక్లజోల్ 0.6 గ్రా లేదా ఫ్యూజీ వన్ 2 మీ లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

4. సుడిదోమ నివారణకు ఇతోపెనక్స్ 2 మీ లీ లేదా డైనోటెఫురాన్ 0.25 గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

5. మొక్కజొన్న పెరుగుదల దశలో ఉంది ఈ సమయంలో పొలంలో ముంపు నీటి ని వీలైనంత త్వరగా బయటకు పంపాలి ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ ఎరువులను పైపాటుగా వేయాలి

6. కాండం తొలిచే పురుగు మరియు ఆకు ఎండు తెగులు రావడానికి అవకాశముంది దీని నివారణకు 400 మిల్లీలీటర్లు ప్రొఫెనోఫాస్ మరియు పైమెట్రోజన్ 200 మిల్లీలీటర్లు కలిపి చేను బాగా తడిసేటట్లు పిచికారీ చేయాలి వర్షాలు తగ్గిన 3-4 రోజుల తర్వాత గుంటకతో గానీ గొర్రు తో కానీ సేద్యం చేయాలి

7. కంది లో ఎండు తెగులు రావడానికి అవకాశముంది దీని నివారణకు కార్బండిజమ్ ఒక గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

8. మిరప పంటలో ఉరక ఎత్తినట్లయితే వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికి 10 గ్రాముల యూరియా మరియు 10 గ్రాముల పంచదార కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.

9. మిరప మొక్కలు వడ బడి తలలు వాల్చినట్లయితే లీటరు నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన ద్రావణం పిచికారి చేయాలి.

10. నేల అదునుకు వచ్చిన వెంటనే గొర్రు వేసి అంతర్కృషి చేసినట్లయితే త్వరగా ఆరుతుంది

11. మిరప పంట మొక్కలు తేరుకున్న తర్వాత స్థూల పోషకాల మిశ్రమాన్ని ఐదు గ్రాములు లీటర్ నీటికి మరియు సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 2.5 గ్రాముల లీటరు నీటికి ఒకదాని తర్వాత ఒకటి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి

12. మిరపలో వేరు కుళ్ళు ఆశించిన చేలలో కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు లేదా కార్బన్డిజం 10 గ్రాములు లీటర్ నీటిలో కలిపి ఆ ద్రావణాన్ని మొక్కల ముదుళ్లలో పోయాలి.

13. ప్రత్తి పంటలో ఈ వర్షాలకు కలుపు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎకరానికి క్విజ్ఓలాఫాస్ ఇథైల్ 400 మిల్లీలీటర్లు మరియు పైరుతాయో బాక్సోడియం రెండు వందల మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలి. ప్రత్తిలో పూత మరియు గూడ రాలే అవకాశం ఉంది దీని నివారణకు బోరా క్స్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి ఏడు రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

రైతు సోదరులందరూ పైన తెలిపిన సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటలకు నష్టం వాటిల్లకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే నీరజ తెలియజేశారు.

# బానాది సర్పంచ్ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్





### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శిపై విచారణ
### డిఎల్ పీవో విచారణలో రుజువైన ఆరోపణలు
### జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామన్న డిఎల్ పీవో మోహన్ రావు

**వేపాడ (అఖండ భూమి)అక్టోబర్ 17:** మండలంలోని బానాది ఇంఛార్జి పంచాయతీ కార్యదర్శి అలుగోజు మూర్తిపై గ్రామ సర్పంచ్ కర్రి యశోద జిల్లా కలెక్టర్ అంబేద్కర్ కు చేసిన ఫిర్యాదుపై స్పందించారు.పంచాయతీ కార్యదర్శి ఇంఛార్జి భాద్యతలు స్వీకరించిన నాటి నుండి పంచాయతీ పాలకవర్గం సమావేశం నిర్వహించలేదని,ఇంఛార్జి పేరిట సక్రమంగా విధులకు హాజరు కాకపోవడం,పారిశుధ్యం పనులు చేపట్టక పోవడం,గ్రామసభకు సర్పంచ్ ను ఆహ్వానించకపోవడం, రికార్డులు గోప్యంగా ఉంచడం వంటి రాజ్యాంగ విరుద్ధమైన విధానాలతో సర్పంచ్ ను అగౌరవపర్చుడంపై ఆమె కలెక్టర్ గ్రీవెన్స్ లో సర్పంచ్ కర్రి యశోద చేసిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ అంబేద్కర్ స్పందించారు. ఈ మేరకు సమగ్ర విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో డి ఎల్ పీవో ఏ. మోహన్ రావు గురువారం బానాది గ్రామానికి విచ్చేసి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి మూర్తి వ్యవహారంపై విచారణ జరిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్రి యశోద, మెజారిటీ వార్డు మెంబర్లు డిఎల్ పీవో మోహనరావుతో మాట్లడుతూ పంచాయతీ కార్యదర్శి ఎందుకు విధులకు హాజరు కావడం లేదని, పాలకవర్గంతో ఎందుకు గ్రామసభలు నిర్వహించడం లేదని,పారిశుధ్యాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని తగిన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గ్రామంలో పారిశుధ్యం ఎంత అధ్వాన్నంగా వుందో ప్రత్యక్షంగా చూసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రికార్డులు తీసుకువచ్చి అందరి ముందు మీరు పరిశీలించాలని డిఎల్ పిఓను కోరారు. ఈ ఆరోపణలపై పంచాయతీ కార్యదర్శిగా పంచాయతీకి సమాధానం చెప్పాలని డిఎల్ పీవో కోరగా మీకు రాతపూర్వకంగా చెప్తానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.అనంతరం ఎస్సీ కాలనీని ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డును చూసి ఆయన అవాక్కయ్యారు. డిఎల్ పీవో పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేపటికల్లా చెత్తా చెదారంను తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శి పై మండిపడుతూ కార్యదర్శి పనితీరు బాగులేదని, రెండు రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్ అంబేద్కర్ కు సమర్పిస్తామని చెప్పారు. ఈ విచారణలో మండల పంచాయతీ విస్తరణాధికారి ఎస్. రవికుమార్, గ్రామ సర్పంచ్ కర్రి యశోద, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

### కించవానిపాలెం, కొయ్యూరు లో
## పొలం పిలుస్తుంది కార్యక్రమం
### వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి







**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)అక్టోబర్ 17:** వ్యవసాయ రైతులు వరి పొలాల్లో వచ్చే ఎండు తెగులు దోమకాటు నివారణపై అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి అన్నారు గురువారం మండలంలో కించవాని పాలెం, కొయ్యూరు రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని రైతులు పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వరి పంటలకు సోకిన తెగుళ్లను పరిశీలించారు బ్యాక్టీరియల్ ఎండు తెగులు అలాగే దోమ కాటును గుర్తించారు. ఎండు తెగులు సోగినప్పుడు మొక్కలు వర్ణంలోకి మారి ఎండిపోవడం జరుగుతుందన్నారు వీటి నివారణకు యూరియా వాడకూడదని రైతులకు సూచించారు దోమకోట నివారణకు ఇండా చెలో ఫ్రైడ్ 0.25 %ఎక్రీ% నీటికి కలిపి పిచికా చేసి తగు నాకు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బస్సు వైద్యాధికారి రాజేష్ మాట్లాడుతూ వివరించారు రైతులు గ్రామ సర్పంచులు వచ్చే నెల 15 తారీకు నాటికల్లా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరాలని వ్యవసాయ అధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు సర్పంచులు త్రినాధ్ మూర్తి పడాలు రైతులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది బీహెచ్ఈఎల్ ప్రభాకర్ విఏఏ రూప తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో పల్లె పండగ లో ట్రెంచ్స్ లు కు శంకుస్థాపన
### ఓటమి నాయకులు ఆధ్వర్యంలో



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 17:** కూటమి ప్రభుత్వ పాలనలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి బాటలో పయనిస్తుందని కొయ్యూరు సర్పంచ్ మా కాడ బాలరాజు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కొయ్యూరు పంచాయతీలో ట్రైంచులు కు (ఇంకుడు గుంతలు) కూటమి నాయకులు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ఏర్పడి 100 రోజుల పాలనలోనే పంచాయితీల్లో వివిధ రకాల పనులకు నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు దక్కుతుందని అన్నారు దీనిలో భాగంగానే కొయ్యూరులో ఎన్ ఆర్ జి ఈ ఎస్ పథకంలో ట్రించులు (ఇంకుడు గుంతలు) ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ టిడిపి నాయకులు అనిశెట్టి చిరంజీవి బిజెపి నాయకులు మేడిపోయిన చక్రధరరావు ( చిన్న) మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు సవల ప్రసాదు గ్రామ కమిటీ అధ్యక్షులు మొట్టడం వేరే ఎదుర ఉప్పల రాజేష్ కార్యదర్శి నాయుడు డిఆర్పి దుమ్మంతి కృష్ణ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 18-10-2024

### కామారెడ్డి పట్టణ సమస్యలను

## పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (అఖండ భూమి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు, కామారెడ్డి పట్టణంలో 2వ, వార్డ్ రామేశ్వర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లను కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి గురువారం పరిశీలించారు.కామారెడ్డి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ అన్నారు.గురువారం పట్టణంలోని రామేశ్వర్ పల్లి కాలనీలో పరిశీలించి. డబల్ బెడ్ రూమ్ కాలనీలోని నెలకొన్న సమస్యలు, వీధిదీపాలు డ్రైనేజ్ క్లీనింగ్ నీటి సమస్య వీలైనంత తొందరలో పరిష్కరిస్తానని అన్నారు. పట్టణంలో వార్డుల వారిగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మాస్ క్లినింగ్ గురించి చైర్ పర్సన్ వివరించారు. వీలైనంత తొందరలో కలెక్టర్ తో మాట్లాడి, పట్టాలు కూడా ఇప్పిస్తామని తెలిపారు, సీజనల్ వ్యాధుల ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత.కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, ఆర్.ఐ ఫుల్ సింగ్, మున్సిపల్ అధికారులు జవాన్లు పాల్గొన్నారు.ల

## కొమరం భీం 84 వ వర్ధంతి వేడుక



**పూలమాలవేసి నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**పినపాక,అక్టోబర్ 17 (అఖండభూమి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట గ్రామం నందు ఆదివాసి ముద్దుబిడ్డ పోరాట సమరయోధుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆదివాసి జెండాను ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.అనంతరం పాయం మాట్లాడుతూ... కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి ఆదివాసి సంఘాల నాయకులకు, ఆదివాసి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు గొగ్గల ఆర్కే దొర,కొమరం శ్రీను,తోలెం శ్రీను,కుర్సం సారయ్య,డి.ఎన్ మూర్తి దొర పినపాక మండల అధికారులు తహశీల్దార్ నరేష్,ఎస్సై రాజ్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గంలో తనిఖీలు చేసిన ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (అఖండ భూమి):** కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి , మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఉగ్రవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. బిబిపేట్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. మొత్తానికి ఎమ్మెల్యే కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల్లో తనిఖీలు నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. పలు పాఠశాలలో పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన తో పాటు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి గొప్ప కవి తత్వవేత్తగా మంచి పేరు గడించారు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (అఖండభూమి):** మహర్షి వాల్మీకి గొప్ప కవి అని, తత్వవేత్త గా పేరుగడించారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మహర్షి వాల్మీకి జయంతినీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా ప్రకటించినందున గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని, తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కవి గా, తత్వవేత్తగా పెరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి



**సూర్యాపేట, అక్టోబర్ 17,(అఖండ బూమి):** ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధం జిల్లా జనరల్ సెక్రెటరీ సైదారావు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ సభ్యులు తీకుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రైవేట్ జూనియర్ వివిధ కళాశాలలో మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ టీపీడీపీఎంఏ డిగ్రీ కళాశాల బంద్ కు పిలుపునివ్వడంతో కళాశాల బంద్ గురువారానికి నాలుగో రోజుకు చేరింది. టిపి డిపిఎంఏ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ పార్క్ నుంచి సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడేళ్లుగా డిగ్రీ, జూనియర్ కళాశాలకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు అధ్యాపకులు అనేక ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు యజమాన్యాలు అద్దె చెల్లించలేని దుస్థితి దాపురించిందని, అధ్యాపకులకు వేతనాలు చెల్లించే పరిస్థితి లేదని వాపోయారు. అధ్యాపకులకు వేతనాలు చెల్లించడానికి కనీసం అప్పు చేసి చెల్లిద్దామంటే ఎవరు ఇచ్చే పరిస్థితి లేదని వాపోయారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో ప్రైవేట్ కళాశాలలను, అధ్యాపకులను ఆదుకుంటామని పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నీటి మూటలు గానే మిగిలాయని ఆక్షేపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరలో పెండింగ్ లో ఉన్న 650 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ డి, అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, ఆర్ కె ఎల్ కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ త్యాగరాజు, గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి, నరేందర్, మహర్షి డిగ్రీ కళాశాల డైరెక్టర్ లు పిన్నం రవి, రాజశేఖర్, ప్రిన్సిపాల్ నగేష్, ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సత్యంబాబు, శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ యాదవ రెడ్డి,సాయి గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

### సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుక



**చర్ల,అక్టోబర్ 17(అఖండభూమి):** వాల్మీకి జయంతిని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలోని శ్రీ సరస్వతీ విద్యానికేతన్ స్కూల్లో పిల్లలకి వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని వివరించడం జరిగింది.శ్రీరాముని జీవనయానమే రామాయణం ఆ మహా గ్రంథమే లేకుంటే రాముడు ఎవరో మనకు తెలిసేది కాదు అలా తెలిసేలా చేసిన వ్యక్తి వాల్మీకి మహర్షి అని,సంస్కృతంలో మొట్టమొదటి శ్లోకం చెప్పింది వాల్మీకి అందుకనే ఆయన్ని ఆదికవి అని కూడా అంటారు.వాల్మీకి ముందు పేరు కిరాతుడు. కిరాతుడు వాల్మీకిగా ఒక మహర్షిగా ఎలా మారాడు అన్నది పిల్లలకు వివరించడం జరిగింది.ఒక దొంగ ఒక మహర్షిగా ఎలా మారాడు అన్నది విశేషం. కిరాతుడు ఒక దొంగల ఎంతోమందిని వేధించాడు ఒకనాడు నారద ముని నువ్వు ఇంత పాపం ఎందుకు చేస్తున్నావు అని అడగగా కుటుంబం కోసం అని అని కిరాతుడు బదిలీచ్చాడు.దానికి ముని అయితే నీ పాపంలో కూడా నీ కుటుంబం పాలు పంచుకుంటుందా అని అడగగా కిరాతుడి కుటుంబం నిరాకరించిందని,ఆ క్షణం కిరాతుడికి సత్యం అవగతమై నారద మునిని వేడుకోగా నారద ముని రామనామ జపదీక్షనిచ్చారని, కిరాతుడు అఖండమైన సంకల్పశక్తితో చుట్టూ పుట్టలు మొదలైన కూడా సంకల్పాన్ని ఎక్కడ కోల్పోలేదు వాల్మీకం అంటే పుట్ట.పుట్ట నుండి బయటికి వచ్చినవాడు కనుక వాల్మీకి అయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి మనిషి తన సంకల్ప శక్తితో ఏ కార్యాన్నైనా అవలోకగా సాధించగలుగుతాడు అని,మన భారతదేశ సనాతన ధర్మం యొక్క జ్ఞాన భాండాగారాలు మన ఋషులు వారిని స్మరిస్తూ వారిచ్చిన జ్ఞానాన్ని కొంతైనా మనలో నింపుకునే ప్రయత్నం చేస్తూ మన భావితరాల వారికి వారి గొప్పతనాన్ని బోధించాలి అని సంస్థ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి లికిత విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.వాల్మీకి జయంతి సందర్భంగా ఒకటో తరగతి విద్యార్థి గోవ్వాల సాహర్ష జయనేష్ వాల్మీకి వేషధారణలో అందరిని ఆకట్టుకున్నాడు.

## దేవుడు ఎక్కడున్నాడో తెలుసా?

### కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17,(అఖండ భూమి):** అందమైన జీవితం అందరికీ ఉండదు! కానీ మనస్ఫూర్తిగా అభిమానం పంచే వాళ్ళుంటే ఆ లోటు తెలియదు. భార్య అలక తీర్చే భర్త, భర్త అలసట అర్థం చేసుకొనే భార్య, ఎన్ని అపార్థాలు వచ్చినా అర్థంచేసు కొని ముందుకు సాగిపోయేబం ధమేవివాహ బంధం మనిషి ఏ దైనా నమ్మితే పూర్తిగా నమ్మా లి, "లేదా" పూర్తిగా నమ్మకుం డా ఉండాలి. అంతేగానీ సగం సగం నమ్మకాలు ఎప్పుడూ ప్ర మాదమే.మనిషికి ఆశ ఎక్కు వ నచ్చిన ప్రతీదీ కావాలంటుం ది మనసు. కానీ కాలం ఎవరికి ఏమి ఇవ్వాలో అదే ఇస్తుంది!మనిషి జీవితం రైలుప్రయాణం వంటిది. ధనవంతుడు.. ఎ సి బోగీలో వెళ్తాడు,మధ్యతరగతి వాడు స్లీపర్ క్లాస్ బోగీలో వెళ్తా డు, పేదవాడు సాధారణ బోగీ లో వెళ్తాడు.కానీ ఎలా ప్రయా ణం చేసి వెళ్ళినా అందరూచేర వలసిన గమ్యానికే చేరతారు. అందరూ దిగేది ఒక ప్లాట్ ఫాం మీదకే. రైలు ఎక్కి ప్రయాణం చేస్తున్నంత వరకే ఈ తేడాలు. అలాగే జీవితం కూడా అంతే. ఈ శరీరంలో ప్రాణం ఉన్నంత వరకే ఈ తేడాలు. అది గ్రహిం చుకుని ధన,పేద బేధం లేకుం డా అందరితో కలిసిమెలిసి,ఒక రికొకరు సహాయ సహకారాలు చేసుకుంటూ సంతోషంగా బ్రత కడంఅలవాటుచేసుకుంటేఅందరూ ఏసీ బోగీ లో ప్రయాణం చేస్తున్నంత ఆనందంగా గడిచి పోతుంది.మనకిడబ్బుందికదా అని దేవుడికి ఇస్తే పుణ్యం వ స్తుంది అనుకోవడంపొరపాటు. అదే పేద వాళ్ళకి పెడితేవాళ్ళు పొందేసంతోషంలోదేవుడుంటాడు. అది దేవుడికే ఇస్తున్నా మనే భావన మనలో కలగాలి. అప్పుడే పేదవాడి కళ్ళల్లో కని పించే ఆనందం మనకు తృప్తి, దేవుడి ఆశీర్వాదం మనకు లభిస్తుంది.మనం చేసే పని ఎంతమంది చూస్తున్నారు అన్నది ముఖ్యం కాదు! అది ఎంతమందికి ఉపయోగ పడు తుంది అన్నది ముఖ్యం.మంచి పని చేసేటప్పుడు మనిషికనబ డక్కరలేదు మంచితనం కనబ డితేచాలు.ఇక్కడమారాల్సింది మనిషి యొక్క మనసు, ఆలో చించే విధానంమంచిగా ఆ లోచిస్తే అంతా మంచిగానే క నిపిస్తాయి, చెడుగా ఆలోచిస్తే అన్నీ చెడుగానే అర్థమవుతా యి.అవసరం ఉన్నా లేకపో యినా ఒకేలా ఉండాలి. అవ సరం కోసం నటించే బంధాలు ఎప్పటికీ శాశ్వితం కావు. అర్థం చేసుకొనే ఓర్పు, సర్దుకుపోయే నేర్పు , బాధ్యత గల మనస్సూ ఉంటే బంధం ఎప్పుడూ హృద యానికి దగ్గరగా ఉంటుంది. చదువుద్వారాసంస్కారం,అనుభవం ద్వారా గుణపాఠం నేర్చుకున్న వారు జీవితంలో ఎప్పటికీ ఓడిపోరుఇదే జీవిత సత్యం.మానవుడు



గ్రహించే సూక్ష్మ ధర్మం ఇందులో ఇమిడి ఉంది.

## ఇందిరమ్మ ఇండ్లు కమిటీలు కాంగ్రెస్ పార్టీ సొంతం కాదు

### ప్రజలందరినీ కలుపుకొని పోవాలి అవి కాంగ్రెస్ కమిటీలా? గృహలక్ష్మి కమిటీలా? ప్రజలకు తెలపాలి పిఓడబ్ల్యు మహిళా సంఘం



**పాల్వంచ,అక్టోబర్ 17(అఖండభూమి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి ఇప్పుడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ వారిని కమిటీలు వేసుకోవడం ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తుందని కాంగ్రెస్ నాయకత్వమే కాకుండా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు కూడా ఆ కమిటీలో ఉండే విధంగా చూడాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సోమా వినోద అన్నారు. పాల్వంచ మండలం రెడ్డిగూడెంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికార పార్టీ వారి నాయకులతోనే కమిటీలు వేయడం ఇతర పార్టీలను విస్మరించడం మంచిది కాదని అది కాంగ్రెస్ పార్టీ కమిటీగా మార్చుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.అన్ని పార్టీలని కలుపుకొని పోతానని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి నేడు వారి పార్టీకి పట్టం కట్టడం మంచిది కాదన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజలందరికీ ఇవ్వకపోవడం వలన టిఆర్ఎస్ కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చారని ఆ విశ్వాసం మర్చిపోయి కాంగ్రెస్ కూడా ఇప్పుడు కాంగ్రెస్ నాయకులతో కమిటీలు వేసుకొని ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉన్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు (డబుల్ బెడ్ రూమ్)ఇవ్వాలని గ్రామపంచాయతీకి ఐదు ఇస్తాం పది ఇస్తామని ఆంక్షలు విధిస్తే చూస్తూ ఊరుకునేది లేదని వారన్నారు.దశాబ్ద కాలంగా ఇండ్లు లేక ఇరుకుగా నివసిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని,ఎంతో విశ్వాసంతో నేడు ప్రజలు ఉంటే ఆ ప్రజల విశ్వాసంపై నీళ్లు చల్లే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని తక్షణమే ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఎలాంటి తారతమ్యాలు,బేధాలు చూడొద్దని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో ప్రమిల,మల్లమ్మ రజిత,ఎల్లమ్మ,ఉప్పమ్మ,అశోక్ రెడ్డి,నర్సిరెడ్డి లు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ ఆటోస్టాండ్ వద్ద మహా అన్నదానం





**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 17 (అఖండ భూమి):** కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ఆటో స్టాండ్ వద్ద విజయదశమి సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఆటో ఓనర్స్,డ్రైవర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేవి నవరాత్రుల సందర్భంగా పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించి నేడు సుమారు 2 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేసిన నిర్వాహక కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అమ్మ దయ అందరికి ఉండాలని,అంతా మంచే జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,బొబ్బల వెంకట్ యాదవ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలలో అభివృద్ధి పండుగలు మొదలు

# ఇక ఐదు సంవత్సరాలు పండుగలే పండుగలు

### డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి



**పిట్టలవానిపాలెం అక్టోబర్ 17 (అఖండ భూమి) :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన పల్లెపండగలో భాగంగా స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలతో పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి మాట్లాడుతూ మన గ్రామానికి ప్రత్యేకించి నిధులు కేటాయించిన మన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కి కృతజ్ఞతలు తెలియజేశారు కేటాయించిన నిధులను ప్రాధాన్యతను బట్టి కేటాయింపులు చేసిన లోకారాధ్యుడుని అభినందిస్తూ శంకుస్థాపన పండుకు కార్యక్రమం చేయడమే కాదు ఈ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఒక ఉత్సవం లాగా జరుపుకుందామని తెలిపారు ఈ సందర్భంగా అధికారులను ఫైలులు సకాలంలో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి పనులు పూర్తి చేయుటకు సహకరించాలని కోరారు. ఈ ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేద్దామని తెలియజేశారు ఈ కార్యక్రమములో నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్ జాలాది లోకారాధ్యుడు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల ప్రసాద్ ఎంపీటీసీ చెన్నుబోయిన గంగయ్య గ్రామ సర్పంచ్ ఎనికపల్లి శివకుమారి గ్రామ సెక్రెటరీ సుజాత సచివాలయ సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే టిడిపి ప్రభుత్వ లక్ష్యం

# తిరుపాల్ నాయుడు, బత్తిన వెంకటరాముడు



**తుగ్గలి అక్టోబర్ 17 ( అఖండ భూమి):** ప్రతి గ్రామంలో అభివృద్ధి చేయాలనే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నాయకులు తెలిపారు. అటు వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల్లోనూ పల్లె పండుగ కార్యక్రమాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్విఘ్నంగా కొనసాగి స్తున్నారు. గురువారం మండలంలోని చెన్నంపల్లి, రామలింగయ్య పల్లి గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో పాలకులు గ్రామాల అభివృద్ధిని విస్మరించారని, గ్రామాల్లో మురికి కాలువల శుభ్రం, వీధి దీపాల నిర్వహణ పలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు లేక సర్పంచులు ఎన్నో అవస్థలు పడ్డారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి చూపించిందని వారు తెలిపారు. ఇంకా రానున్న రోజులలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలహాదారుడు వెంకటపతి, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, మా భాష, టిడిపి యువ నాయకులు రాజేంద్ర గౌడ్, కోటేష్ గౌడ్, చంద్రశేఖర్ యాదవ్, మామిళ్ళకుంట డీలర్ తిమ్మప్ప, బత్తిన దేవేంద్ర , ఏపీవో హేమ సుందర్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, నారాయణ, అక్బర్ బాషా, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (అఖండ భూమి):** మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా అమలు చేసినప్పటికీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ అంశాన్ని పక్కనపెట్టి ఆయన గత అసెంబ్లీ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టు ద్వారా వరిక నామాలు వర్గీకరణ చేస్తానని అమలు చేస్తారని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగింది. దానికి భిన్నంగా మాలల కు తలగి డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం జరిగింది మాదిగలకు అన్యాయం జరిగినప్పటికీ ఇకనైనా ఉద్యోగ నియామకాలు నిలుపుదల చేసి వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగాలు ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా డిమాండ్ చేస్తుంది. లేనియెడల మందకృష్ణ మాదిగ ఆయన ఏ పిలుపు ఇస్తే ఆ పిలుపుకు మాదిగలంతా సిద్ధంగా ఉంటామని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా తరఫున పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ డిసెంబర్ 21 వరకు అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే లేనియెడల మాదిగలంత కాంగ్రెస్ ను వీడే సంఘటన ఎదురైతే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్రాములు కామారెడ్డి మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తక్షణమే మాల ప్రజా ప్రతినిధి గుడిసె వివేక్ వారు ఎమ్మెల్యే మాలలకు సపోర్టుగా ఎలా తిరుగుతుందో ఆయనను చూసి మాదిగలు ప్రజాప్రతినిదులు సిగ్గు తెచ్చుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మీరు కూడా మాదిగల వైపు ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 అఖండ భూమి):** మాదిగలను మోసం చేస్తే భారీ మూల్యం తప్పదు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా అమలు చేసినప్పటికీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ అంశాన్ని పక్కనపెట్టి ఆయన గత అసెంబ్లీ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా సుప్రీంకోర్టు ద్వారా వరిక నామాలు వర్గీకరణ చేస్తానని అమలు చేస్తారని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగింది. దానికి భిన్నంగా మాలల కు తలగి డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం జరిగింది మాదిగలకు అన్యాయం జరిగినప్పటికీ ఇకనైనా ఉద్యోగ నియామకాలు నిలుపుదల చేసి వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగాలు ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా డిమాండ్ చేస్తుంది. లేనియెడల మందకృష్ణ మాదిగ ఆయన ఏ పిలుపు ఇస్తే ఆ పిలుపుకు మాదిగలంతా సిద్ధంగా ఉంటామని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా తరపున పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ డిసెంబర్ 21 వరకు అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే లేనియెడల మాదిగలంత కాంగ్రెస్ ను వీడే సంఘటన ఎదురైతే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్రాములు కామారెడ్డి మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తక్షణమే మాల ప్రజా ప్రతినిధి గుడిసె వివేక్ వారు ఎమ్మెల్యే మాలలకు సపోర్టుగా ఎలా తిరుగుతుందో ఆయనను చూసి మాదిగలు ప్రజాప్రతినిదులు సిగ్గు తెచ్చుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మీరు కూడా మాదిగల వైపు ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి ఆరోగ్య

# పరీక్షలు నిర్వహించుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (అఖండ భూమి):** ప్రతీ ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు నిర్వహించికోవాలని, దైనందిన జీవితంలో ప్రతీ ఒక ఉద్యోగి తన ఆరోగ్య పరిరక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంయుక్తంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిభిరం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంతకుముందు పలు పరీక్షల నిర్వహణ కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 370 మంది ఉద్యోగులు వివిధ పరీక్షలు నిర్వహించుకున్నారు. సి.బి.పి., ఎల్.ఎఫ్.టీ.,బ్లడ్ యూరియా, ఏ1సి, మొదలగు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో కొంతమందికి శుక్రవారం డాక్టర్ల సూచన మేరకు లిపిడ్ ప్రొఫైల్, బి 12, థైరాయిడ్, తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, డి సి డబ్ల్యూ ఏ అధ్యక్షులు రాజారాం, కార్యదర్శి దయానంద్, టీ.ఎన్.జి. ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, టీ.జి. ఒ. అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన కూరగాయల సముదయానికి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు నమ్మకరుణం చేయాలి





**బెల్లంపల్లి అక్టోబర్ 17టఅఖండ భూమి:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కూరగాయల సముదాయానికి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్,నామకరణం చేయాలని గురువారం రోజు బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎమ్మార్వో,మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్ పర్సన్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ...గుండా మల్లేష్ సీపీఐ ఎమ్మెల్యే గ నలుగు పర్యాయలు ఎన్నికయ్యారన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సిపిఐ శాసనసభ పక్ష నాయకుడుగా, ఫ్లోర్ లీడర్ గా పని చేశారన్నారు. ఈ నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. దీనిలో భాగంగా పాలిటెక్నిక్, బస్టాండ్,ప్రభుత్వ పాఠశాలలకు భవన నిర్మాణాలు,ప్రహరీ గోడలు,ప్రభుత్వ కార్యాలయ భవన నిర్మాణాలకు ఎంతగానో కృషి చేసాడు,అయన పేదలపాలిట దేవుడిగాకొని యాడారు.ప్రజల సమస్యలపై,బెల్లంపల్లి అభివృద్ధికి భారత కమ్యూనిస్టు పార్టీ ద్వారా ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,రాష్ట్ర మహిళా సమాఖ్య నాయకురాలు గుండా సరోజ,రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, దాగం మల్లేష్,బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు అక్క పెల్లి బాపు గుండా చంద్రమాణిక్యం,మేకల రాజేశం,పట్టణ పార్టీ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్, పట్టణ కోశాధికారి మంతెన రమేష్ పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం, బొంకూర్ రామచందర్ బొల్లం తిలకంబెడ్కర్,పుట్ట శ్రీనివాస్, నాయకులు రత్నం ఐలయ్య,రాయమల్లు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంట రుణాలు వెంటనే మంజూరు చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (అఖండ భూమి):** వ్యవసాయ రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక పంట రుణాలు లక్ష్యానికి అనుగుణంగా, ఎక్కువగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూన్ త్రైమాసికం అంతమయ్యే జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైతులకు స్వల్ప, దీర్ఘ కాలిక ఋణాలు మరింత ఎక్కువగా మంజూరు చేయాలని అన్నారు. సూక్ష్మ, మధ్య కాలిక ఋణాలు మంజూరు చేయాలన్నారు. ఇతర ప్రాధాన్యత ఋణాలు అయినటువంటి విద్యా ఋణాలు, ఇంటి ఋణాలు, సామాజిక మౌలిక సదుపాయాల ఋణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ మహిళా సంఘాలకు లక్ష్యానికి అనుగుణంగా ఋణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకు లింకేజీ మొండి బకాయిలు ఒక ప్రణాళికాబద్ధంగా సమీక్షించి వసూళ్లు చేయాలని గ్రామీణాభివృద్ధి, పట్టణ అధికారులకు సూచించారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల లబ్ధిదారులకు గతంలో సబ్సిడీ మంజూరు అయి బ్యాంక్ ఖాతాలలో జమ అయిన లబ్ధిదారుని యూనిట్లను యుద్ధప్రాతిపదికన గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. వివిధ కారణాల వలన దేవునిపల్లి, వాజిద్ నగర్, మిర్జాపూర్, కామారెడ్డి గంజ్ నిజామాబాద్ జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచి లను కామారెడ్డి, బిచ్కుంద, బీర్కూర్, కామారెడ్డి బ్రాంచీలలో విలీనం ప్రక్రియ గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్.బి. ఐ. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏం. జడ్. రెహమాన్, నాబార్డ్ డి.డి.ఏం. ప్రవీణ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా షెడ్యూల్ సంక్షేమ శాఖ అధికారిని రజిత, వివిధ శాఖల అధికారులు, 23 బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

### సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలి సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్



**సూర్యాపేట, అక్టోబర్ 17(అఖండ బూమి):** హైడ్రాతో కుదేలైన రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైడ్రా వల్ల రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం చిన్నాభిన్నమైందని చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి నెంబర్లు ఉన్నటువంటి ఇండ్లకు రిజిస్ట్రేషన్లు చేయడం లేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి రిజిస్ట్రేషన్ చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిత్యం కార్యాలయ పనుల నిమిత్తం వచ్చేటువంటి ప్రజలకు మంచినీటి వసతి, కూర్చోవడానికి కుర్చీలు లేని పరిస్థితి ఉందన్నారు. వెంటనే స్పందించి ప్రభుత్వం నూతన బిల్డింగును నిర్మించడంతోపాటు మౌలిక వసతులు కల్పించి అందుబాటులోకి తేవాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐటీ హబ్, ఇండస్ట్రియల్ పార్క్ పునరుద్ధరించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. దినదినాభివృద్ధి చెందుతున్న సూర్యాపేట లో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ కార్యదర్శి అయితగాని మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ మందాడి గోవర్ధన్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ రాపర్తి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్

### భద్రత ప్రమాద భీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు.




**సూర్యాపేట , అక్టోబర్ 17,(అఖండ బూమి):** జిల్లా అర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ సైదులు ఆకాలంగా మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా 8 లక్షల రూపాయల చెక్కును ఈరోజు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు జిల్లా పోలీసు కార్యాలయం నందు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసటగా ఉన్నది అన్నారు. హోంగార్డ్ కుటుంబాలకు ఆర్థిక చేయూత.జిల్లా హోంగార్డు విభాగం నందు పని చేస్తున్న శ్రీనివాస్, గౌస్ పాషా, సక్రు నాయక్ లు ఇటీవల మరణించారు. వీరి కుటుంబ సభ్యులకు హోంగార్డు కుటుంబాల సంక్షేమం లో భాగంగా ఆర్థిక చేయూత గా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు ఈరోజు తన కార్యాలయం నందు నగదు చెక్కులు అందించారు. మరణించిన హోంగార్డ్ కుటుంబాల సంక్షేమంలో భాగంగా ఈరోజు హోమ్ గార్డ్ సంక్షేమ నిధి నుండి ఆర్థిక చేయూత ఇవ్వడం జరిగినది. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమం నందు ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డి.ఎస్.పి నరసింహ చారి, ఎ ఆర్ మంజు భార్గవి, పోలీసు సమంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, ఆర్ ఐ నారాయణ రాజు, ఆర్ ఐ నరసింహ, ఆర్ ఎస్ ఐ అశోక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఆంధ్ర యూనివర్సిటీ సంబంధించిన పిజి కోర్సుల స్పాట్ అడ్మిషన్ల కొరకు



**నర్సీపట్నం, అక్టోబర్-17( అఖండ భూమి ):** నర్సీపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ కి సంబంధించిన పీజీ కోర్సులలో స్పాట్ అడ్మిషన్లు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సభాపతి ( స్పీకర్) అయ్యన్నపాత్రుడు గారిని అయ్యన్నపాత్రుడు గారి స్వగృహం నందు కలవడం జరిగిందని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడం జరిగిందన్నారు ప్రభుత్వ కళాశాలలో ఉన్న పీజీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వకపోవడం చాలా దారుణం అని అన్నారు. అలాగే ప్రైవేటు కళాశాలలకు ఏ మెరిట్ లేకుండా ప్రైవేటు కళాశాలలో తీసుకోవడం ఏంటని వి సి గారిని ప్రశ్నించారన్నారు. వి సి గారితో మాట్లాడిన సంభాషణలో వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నట్లుగా తెలియపరచడం జరిగిందన్నారు. ఈ సీట్లు ఇవ్వకపోవడం వలన ఎంతోమంది పేద విద్యార్థులు నష్టపోతారని కూడా మాట్లాడడం జరిగిందన్నారు. అలాగే ఎంతో కష్టంగా తెచ్చిన పి జి కోర్స్ ని సీట్లు భర్తీ చేయకుండా అలా ఉంచితే ఏమి ఉపయోగమన్నట్లుగా కూడా తెలిపారు అన్నారు. ఇందుకారణంగా నష్టపోయేది విద్యార్థులని కాబట్టి ఈ సీట్లను స్పాట్ అడ్మిషన్లు తీసి విద్యార్థులకు కల్పిస్తే విద్యార్థులు చదువుకునేందుకు ఉపయోగం ఉంటుందన్నట్లుగా ఈ సందర్భంగా తెలియపరచడం కూడా జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ కళాశాలలో మిగిలిన సీట్లను పదిమందిలో ఒక ఐదుగురు మెరిట్ ను తీసి వాళ్లకి సీట్లను కల్పించాలన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గారు విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడటం జరిగిందన్నారు. విద్యార్థులు కూడా ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలంటూ సూచనలు ఇవ్వడం కూడా జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ గీతాకృష్ణ, ఎస్ఎఫ్ఐ డివిజన్ సెక్రటరీస్ రాయుడు,మోహన్,సాయి పాల్గొన్నారు అన్నట్లుగా ఈ సందర్భంగా తెలియపరచడం జరిగింది.

## పాత మల్లంపేట పంచాయతీ కొత్తపాలెం గ్రామం లోరెవెన్యూ సదస్సు




**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 17 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం. పాత మల్లంపేట పంచాయతీ. కొత్తపాలెం గ్రామంలో రెవిన్యూ గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. తాసిల్దార్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ రెవెన్యూ గ్రామాలలో గతంలో జరిగిన రీ సర్వేలో రైతులకు భూములు సరి చేయడం జరిగిందని. వాటిలో ఏమైనా లోపాలు ఉన్నట్లయితే. ఫిర్యాదు చేసిన తదుపరి భూమి యొక్క సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు సదస్సుకు వచ్చిన రైతులు ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో. డిటి చైనులు. సర్పంచ్ ఆదిలక్ష్మి ఆనంద్. రెవెన్యూ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు

## యువతకు దిశా నిర్దేశం చేసిన కృష్ణాదేవి పేట ఎస్ ఐ. తారకేశ్వరరావు



**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 17 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో. ఏ ఎల్ పురం బస్ కాంప్లెక్స్ వద్ద. యువతకు. కృష్ణా దేవి పేట ఎస్ఐ. వై తాకేశ్వరరావు. దిశా నిర్దేశం చేశారు. యువత క్రమశిక్షణతో మెలగాలని. మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని. ఓపెన్ డ్రింకింగ్ చేయరాదని. కాంప్లెక్స్ ఆవరణలో. స్కూలుకి కాలేజీకి వెళుతున్న అమ్మాయిలతో. అసభ్యకరంగా ప్రవర్తించిన. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన. అతివేగంగా వాహనాలు నడిపిన. ట్రిపుల్ రైడింగ్ చేసిన. చట్టపరమైన చర్యలు తప్పవని. హెచ్చరించారు. చదువుపై దృష్టి చారించి. మీరంతా మంచి ప్రయోజకులు అవుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైటర్ రామారావు పాల్గొన్నారు.

## తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**కాట్రే కోన అక్టోబర్ 17 (అఖండభూమి):** తాము ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించాలని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కు సొసైటీ ఉద్యోగులు గురువారం వినతిపత్రం సమర్పించారు. 2019 తర్వాత సొసైటీలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులనురెగ్యులర్ చేయాలని, కమిషనర్ ఉత్తర్వులు రద్దు చేయాలని దీర్ఘకాలికంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఉద్యోగులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార యూనియన్ చైర్మన్ ఎర్రంశెట్టి రామచంద్ర రావు, ఆకాశం శ్రీనివాస్ సొసైటీ ఉద్యోగులు పాల్గొన్నారు

## దళితుడిపై కక్ష సాధింపు చెరువుకు విద్యుత్ నిలిపివేత




**అల్లవరం అక్టోబర్ 17 (అఖండభూమి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామంలో వడ్డి జేమ్స్ ఆవేదన చెందారు. ఆక్వా చెరువులకు అనుమతి కొరకు దరఖాస్తు చేసుకున్న రైతుకు ఆక్వా అనుమతి ఇవ్వడంలో మత్స్యశాఖ అధి కారులు వైఫల్యం అయ్యారని వడ్డి జేమ్స్ ఆరోపించారు.జీవో నెంబర్ 7 ప్రకారం రైతు పొలం చుట్టూ ఆక్వా సాగు కి ఎవరు అభ్యంతరం లేకపోతే చేపల చెరువు సాగు చేసేందుకు అనుమతి ఇవ్వచ్చని.అయితే రైతు పొలం చుట్టూ అందరివి ఆక్వా చెరువులు అందరికీ అనుమతి ఇచ్చి ఆ ఒక్క దళి తుడికి మాత్రమే ఎందుకు పర్మి షన్ ఇవ్వలేదని .దీనికి మూల కారణం కట్టా అబ్బులు,నాగా బత్తుల గణపతిరావు నా చెరు వుకి అభ్యంతరం పెడుతున్నా రని నా చెరువుకి వాళ్ళకి ఎటు వంటి సంబంధం లేదని ఒక్క సారి వచ్చి అధికారులని పరిశీ లించవలసిందిగా వేడుకుంటు న్నానని మత్స్యశాఖ అధికారు లు ఏ సర్టిఫికెట్ లేకుండానే నా పక్క రైతులకు అనుమతి ఇచ్చారని. నాకు 30 సెంట్లు భూమి ఉంది అయితే నిబంధ నల ప్రకారం ఆక్వా చెరువు తవ్వకాలు చేశాను అనుమతి కోసం దరఖాస్తు పెట్టాను మత్స్యశాఖ అధికారులు రిజెక్ట్ చేస్తున్నారని మత్స్యశాఖ అనుమతి లేదని కరెంటు ఫీజులు తీసివేశారని ప్రతి నెల నెల 1000 కరెంటు బిల్లు వస్తుందని మూడు సంవత్స రాల నుండి కరెంట్ బిల్లు ఊర కనే కడుతున్నానని ఇప్పటికైనా నా ఉన్నత అధికారులు స్పందించి నిబంధనలో తూట్లు పొడుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆక్వా సాగు కి నాకు సర్టిఫికెట్ ఇప్పించవలసిందిగా కోరుచున్నాను.

### ఆర్అండ్ బి ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో
## వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

ఆర్సీ ఇంచార్జీ




**యర్రగొండపాలెం అక్టోబర్ 17 (అఖండభూమి):** యర్రగొండపాలెం పట్టణంలో ఆర్అండ్ బి అతిథి గృహ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం గౌరవాధ్యక్షుడు మండ్ల సుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశిల్దార్ నలగాటి మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి చేసిన సేవలను కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో డిప్యూటీ తహశిల్దార్ నల్లగాటి మల్లికార్జున నాయుడు, బీసీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, జిడ్డు, వెంకటేశ్వర్లు. ముస్లిం మైనార్టీ నాయకుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్, సిపిఐ నాయకులు చెన్నయ్య, రిటైర్డ్ ఎస్సై సీతారామ నాయుడులను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య బీసీ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బట్టపోతుల వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు, నాయకులు మిక్కిలి శ్రీనివాస్, చల్లా బ్రహ్మయ్య, శిఖరం సుబ్బారావు, మూడమంచు, బాలయ్య, కోట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాలకు పూర్వ వైభవం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ఆలమూరు అక్టోబర్ 17 (అఖండభూమి): పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలకు పూర్వవైభవం వస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం ఆలమూరు మండలంలో జరిగిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఆలమూరు మండలంలో మూలస్థానం గ్రామం వంతెనపై 10 లక్షల రూపాయలతో మరియు ఇందిరా కాలనీలో 27 లక్షల రూపాయలతో రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. బడుగువానిలంకలో ఏటిగట్టు వద్ద 30 లక్షల రూపాయలతో నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. మడికి గ్రామం చిలకలపాడులో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు మరియు చెముడులంక గ్రామం గాంధీనగర్ లో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు అలాగే చొప్పెల్ల గ్రామంలో ఇందిరా కాలనీలో 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల టిడిపి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, టిడిపి నాయకులు వంటిపల్లి పాపారావు, ఈదల సత్తిబాబు, జనసేన పార్టీ ఆలమూరు మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మరియు కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

### సంక్షేమం అభివృద్ధి ఎన్డీఏ కూటమి లక్ష్యము అన్న తెలుగుదేశం పార్టీ
## సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కరక సత్యనారాయణ






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 17 అఖండ భూమి:** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం లో పల్లె పండగ వారోత్సవాలు లక్ష్మీవారం వెదురుపల్లి కృష్ణాపురం అగ్రహారం గుమ్మడి కొండ చమ్మ చింత మాధవ నగరం గ్రామాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కరక సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమము అభివృద్ధి ఎన్డీఏ కూటమి లక్ష్యం అని ప్రతి గ్రామపంచాయతీలో 10 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు సిసి డ్రైన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తద్వారా పల్లెలు అభివృద్ధి పథంలో ముందుకు వెళతాయ నీ నాతవరం మండలాని గౌరవ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏడు కోట్ల నిధులు మంజూరు చేశారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తాండ్ర ప్రాజెక్టు మరమ్మతులకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేశారని తద్వారా సీజన్లో రైతులకు పుష్కలంగా నీరు అందుతుందని గత వైసిపి ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన అన్నారు భవన నిర్మాణ కార్మికులు ఇసుక లేక ఇబ్బంది పడటం లేదని ఇసుకతో వ్యాపారం చేసే కొంతమంది వ్యక్తులు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని గత ప్రభుత్వంలో ఇసుక బళ్ళ వద్ద 200 రూపాయలు వసూలు చేసేవారని ఆయన అన్నారు స్మశాన వాటికల పురోధరణకు నిధులు మంజూరు చేస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ తాండవ ప్రాజెక్టు చైర్మన్ పారుపల్లి కొండబాబు మాజీ ఎంపీపీలు నేతలు విజయ్ కుమార్ చిటికల సన్యాసి దేముడు మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం వెదురుపల్లి మాజీ సర్పంచ్ పారుపల్లి వెంకటరమణ దివానం గుమ్మడి గొండ మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు చింతకాయల పెద్ది నాయుడు అనే ప్రశాంత్ కెవి శరభవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేగటి బుల్లబ్బాయి చమ్మ చింత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న విజయభాస్కర్ మాజీ ఎంపీటీసీ కాసేపు నూకరాజు మాజీ మండల ఉపాధ్యక్షులు గురయ్య దొర అప్పన చెక్కరరావు మాధవ నగరం మాజీ ఎంపీటీసీ శివలంక మల్లేశ్వరరావు గంట శ్రీనివాసరావు దివాణం గోవిందు తానారి శ్రీనివాసరావు శెట్టి గోపి ఎన్ఆర్ఈఎస్ ఏపీవో పి చిన్నారావు పంచాయతీరాజ్ సిబ్బంది ఎన్డీఏ కూటమి సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### పెంకుల కాలనీవాసులు సహాయ సహకారాలుగా
## ఏర్పడి సొంత ఖర్చులతో మట్టి రోడ్డు నిర్మాణం ఏర్పాటు




**నర్సీపట్నం, అక్టోబర్-17( అఖండ భూమి ):** నర్సీపట్నంలో పెంకుల కాలనీవాసులు ఇక్కడి కాలనీవాసులంతా కలిసికట్టుగా చైతన్యవంతంగా తమ వీధిలో తాము ఇబ్బందులతో గడుపుతున్న తమ సమస్యలను తమలో తామే సహాయ సహకారాలుగా ఏర్పడి అయినా సరే అని తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలని అనుకున్నాం అన్నట్లుగా ఇక్కడి వీరంతా తెలియపరుస్తున్నారు. ఇందులో భాగంగానే ఇక్కడి పెంకులకాలనీ వాసులను ప్రధానంగా రోడ్డు సమస్య వేధిస్తున్నట్లుగా తెలియజేశారు.వర్షం పడితే చాలు కనీసం కాలినడకన వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా రోడ్డు మార్గమంతా బురదమయంగా మారి ఇబ్బందిగా కనిపిస్తూ బాధిస్తుందని అంటున్నారు. కాస్తంత వర్షం పడిన సరే ఇక్కడి రోడ్డు మార్గం అంత బురదమైయంగా మారి కనిపిస్తూ నడిచి వెళ్ళు విషయమై జారీ పడిపోవడం వంటివి సంభవిస్తున్నాయంటున్నారు. దీంతో ఇళ్లలో ఉండువారు పనుల నిమిత్తం బయటకు వెళ్లాలన్న అలాగే చదువుకునే పిల్లలు స్కూలుకు వెళ్లాలన్నా సరే బయటకు వెళ్లలేని స్థితిగా కనిపిస్తున్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి రావడం తప్పడం లేదంటూ చెబుతున్నారు. అయితే ఇక్కడి సమస్య గురించి పలుమార్లు రాజకీయ, అధికారుల వంటి వారికి చెప్పిన ప్రయోజనం లేకపోవడంతో అందుకే ఇక ఇక్కడ అధ్వానంగా కనిపించే రోడ్డు సమస్యకు వీధిలో నివసించు వారమే ప్రతి ఒక్కరం డబ్బులు వాటాలుగా వేసుకొని 10 ట్రాక్టర్ల వరకు మట్టి తెప్పించి మరి బురదమయంగా ఉన్నటువంటి గోతులను కప్పడం వంటి కార్యక్రమం ను చేశామన్నారు.నడవడానికి కూడా అవకాశం లేని ఇక్కడి రోడ్డు మార్గంలో కనీసం మట్టి రోడ్డులా కనిపించేలాంటిదైనా నడవడానికి అవకాశం ఉండేలా కాలనీవాసులమంతా మట్టి రోడ్డు నిర్మాణం వంటిది ఏర్పాటుగా చేసుకోవడం కార్యక్రమం జరిపామనట్లుగా ఈ సందర్భంగా తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీలో నివసించు మహిళలు,కాలనీ పెద్దలు,కాలనీ యువకులు సహాయ సహకారాలుగా ఏర్పడి ఈ కార్యక్రమంలో జయప్రదం చేయడంలో సహాయం అందించే వారిగా కనిపించారని ఈ సందర్భంగా తెలియపరిచారు.

### మార్గాని వారి పెళ్ళిసందడిలో పాల్గొని
## వధువరులను ఆశీర్వదించిన డాక్టర్ చల్లా



**ఆలమూరు అక్టోబర్ 17 (అఖండభూమి):** మార్గాని రమణఆదిలక్ష్మి దంపతుల కుమార్తె భవానిదుర్గ-మురళీకృష్ణ ల పెళ్ళి రావులపాలెంలోని వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపంలో అత్యంత ఘనంగా జరిగినది. ఈ పెళ్ళి వేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ, రామానుజుల శేషగిరిరావు, నార్గని వీరబాబు, రేలంగి నాగు, మారిశెట్టి గంగరాజు, రేలంగి సత్యనారాయణ(పెద్ద), నార్గని సెంథిల్ కుమార్, ఆచంట సాయి, అయినవిల్లి గణేష్, అయినవిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కెఈ. శ్యామ్ కుమార్





**పత్తికొండ అక్టోబర్ 17అఖండ భూమి:** పత్తి కొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ క్యాం పు కార్యాలయం నందు స్థానిక శాసన స భ్యులు కెఈ.శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాల యంలో వాల్మీకి జయంతి వేడుకలను పత్తి కొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ కుమార్, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషలు పాల్గొని వాల్మీ కి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ"వాల్మీకి యువగళంలో నారా లోకేష్ వాల్మీకులకు ఇచ్చిన హామీ మేరకు నేడు రా ష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో వాల్మీ కి జయంతి వేడుకలు జరుపుకోవటం చా లా ఆనందంగా ఉందన్నారు.వాల్మీకి జయం తిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ లకు వాల్మీకుల తరుపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వాల్మీకి నాయకులు వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నా రు.

### సచివాలయం శానిటేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో
## మురుగు కాలువలు శుభ్రపరచు పనులు




**నర్సీపట్నం, అక్టోబర్-17( అఖండ భూమి ):** నర్సీపట్నంలో పెంకుల కాలనీలో స్థానిక సచివాలయం శానిటేషన్ అధికారి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో పెంకుల కాలనీలో ఇల్లు ల వద్ద మురుగు కాలువల్లో చెత్తాచెదారంతో పేరుకుపోయిన మురుగు కాలువల పూడికలు తీయు పనుల కార్యక్రమం జరిగిందన్నట్లుగా శానిటేషన్ వారు తెలియజేశారు. కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో చెత్తాచెదారం కారణంగా ఎలాంటి రోగాలు ప్రబల కూడదనే ఉద్దేశంగా అలాగే ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి రోగాలు బారిన పడకూడదన్నట్లుగా ఇక్కడి కాలువ పనులను శుభ్రపరచడం వంటిది చేపట్టడం జరిగిందన్నారు. అలాగే కాలనీ వాసుల విషయమై కాలనీ వాసులకు పలు ఆరోగ్య సూచనలు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని విషయమై పలు సలహాలు ఇవ్వడం వంటివి కూడా చేసామన్నారు. ఇల్లు ల వారు ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడం చెప్పడం వంటివి జరిగిందన్నారు. చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకర వాతావరణం చుట్టూ ఉంటుందని కాలనీవాసులకు తెలియజేయడం వంటివి చేశామన్నారు.అలాగే ముఖ్యంగా పారవేయాల్సిన చెత్తాచెదారం వంటి వాటిని ఇంటి వద్ద కాలువలు ఉన్నాయి కదా అని కాలువల్లో వేయకుండా చెత్తను పారవేయుటకు వచ్చు చెత్త బండిని ఉపయోగించుట అలవాటు చేసుకోవాలనేటట్లు కూడా ఈ సందర్భంగా కాలనీవాసులకు తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే కాలువలను పరిశుభ్రంగా ఉంచుకొనేటట్లు చూసుకోకపోతే దోమల బాధలు ఇబ్బందులు కూడా తలెత్తుతాయంటూ తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సానిటేషన్ అధికారి ప్రసాద్ గారు, సిబ్బంది కుమార్, మిగతా సిబ్బంది, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు అని తెలియజేయడం జరిగింది.

## రైతుల కోసమే రెవెన్యూ సదస్సులు తాసిల్దార్




**వెల్దుర్తి అక్టోబర్ 17 (అఖండ భూమి) :** రైతుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని మండల తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ విలేకరులకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విలేఖర్లతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రీ సర్వే కింద మండలంలోని 12 గ్రామాలలో జరపడం జరిగిందని తెలిపారు. రీ సర్వేలో తప్పులు తడకలు ఏమైనా ఉంటే రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నేటి నుండి. రైతులు ఇచ్చిన సమస్యలను 15 రోజులలో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ఈ అవకాశం రైతులు సక్రమంగా ఉపయోగించుకోవాలని రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ రెవిన్యూ సదస్సులలో తాసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, రెవెన్యూ అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 18వ తారీకు నుండి జరుగుతున్నటువంటి రెవెన్యూ సదస్సులకు రైతులందరూ హాజరై వారి సమస్యలను రెవిన్ ని అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రీ సర్వేలో మీరు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# గ్రామాలకు, పల్లెలకు మహర్దశ...

## అభివృద్ధి పథంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం....



కాకినాడ జిల్లా : అక్టోబర్ 17 (అఖండ భూమి ): వరుసగా మూడవ రోజు %చీణాూ% రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా ఈరోజు కాకినాడ రూరల్ మండలం సర్పవరం, తూరంగి, కొవ్వూరు, కొవ్వాడ, రేపూరు గ్రామాలలో నూతన రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంభందిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పల్లెపండుగ -పంచాయతీ వారోత్సవాలు

**కాట్రేనికోన అక్టోబర్ 17 (అఖండ భూమి):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు కాట్రేనికోన మండలంలో కన్నుల పండుగగా జరిగింది..ఈ కార్యక్రమంలో చెయ్యేరు ,పెనుమల్లె, ఉప్పూడి,కుండలేశ్వరం, కాట్రేనికోన ,నడవపల్లి,గెద్దనపల్లి, కొప్పిగుంట,దొంతికుర్రు, పల్లంకుర్రు గ్రామాలలో కాట్రేనికోన మండలం నందు 11 గ్రామములలో 48 ప్రాంతాలలో 2 కోట్ల 82 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు గారు)..



# పల్లె పండుగ పనులు వేగవంతానికి చర్యలు చేపట్టాలి

## ఎంపీపీ రమేష్ బాబు, సర్పంచ్ సింహాచలం



**అక్టోబర్ 17 (అఖండభూమి):** రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టినపల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ బదుగు రమేష్, రాజేంద్రపాలెం సర్పంచ్ పీతా సింహాచలం పేర్కొన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా రాజేంద్రపాలెం గ్రామంలో తొమ్మిది లక్షల వ్యయంతో చేపట్టనున్న స్మశాన వాటిక సిసి రోడ్డు నిర్మాణ పనులకు కూటమి నేతలతో కలిసిఎంపీపీ రమేష్, సర్పంచ్ సింహాచలంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరారు. ప్రాధాన్యతానుకూలంగా గ్రామంలో పనులను ఎంపిక చేసి వాటిని సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. కూటమి నేతలు మాట్లాడుతూ గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి వాటిని తొలగితేను పూర్తి చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేల పనుల నిర్వహణకు కూటమి ప్రభుత్వం 4500 కోట్ల నిధులు మంజూరు చేయటం అభినందనీయం అన్నారు. పంచాయతీ శాఖ మంత్రిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించే విధంగా ప్రణాళికాబ చర్యలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు భావన సాయి జయంతి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూడెం శేషుబాబు, కార్యనిర్వహణ శాఖ అధ్యక్షుడు పీతా సుదీర్ బాబు, టిడిపి సీనియర్ నేతలు వై వరహాల బాబు, బకీర్ ఖాన్, మాజీ సర్పంచ్ వీరబాబు, ఉపాధి హామీ పథక సిబ్బంది సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జొన్నాడలో 40 కాసుల బంగారు ఆభరణాలు చోరీ



**ఆలమూరు అక్టోబర్ 17 (అఖండభూమి):** ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో గల ఓ ఇంట్లో బుధవారం రాత్రి 40 కాసుల బంగారు ఆభరణాలు చోరీ జరిగినట్లు ఆలమూరు ఎస్సై ఎం.అశోక్ తెలిపారు. స్థానిక ఎస్సై తో సిఐ విద్యాసాగర్, క్లూస్ టీం ఎస్సై ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని నేరస్థలంలో ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జొన్నాడ గ్రామానికి చెందిన చిటికెన సోమరాజు తన భార్య సీత కు గత కొంతకాలంగా అనారోగ్యకారణంగా హైదరాబాదులో ఉంటున్నట్లు, ఎప్పటిలాగే సోమరాజు ఇంటి పనిమనిషి ఇంటి బయట శుభ్రపరచడానికి గురువారం ఉదయం వెళ్ళగా మెయిన్ డోర్ తలుపులు తీసి ఉండడం గమనించిన వెంటనే సదరు విషయాన్ని సోమరాజు అల్లుడు ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక నివాసి జానా మారుతి శివరాంకు తెలియపరిచారని, అతను ఇంటికి వచ్చి పరిశీలించగా దొంగతనం జరిగినట్లుగా గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారన్నారు. రాత్రి సమయంలో తలుపులు పగలగొట్టి ఇంట్లోకి దొంగలు ప్రవేశించి ఇంటి కబోర్డ్ లో ఉండవలసిన 40 కాసుల బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లారన్నారు. దీనిపై మారుతి శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఏఎస్సై రమణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా దేవి పేట.పశు వైద్య కేంద్రం. ఆకస్మిక తనిఖీ

**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 17 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం. ఏ ఎల్ పురం పశు వైద్య కేంద్రాన్ని పాడేరు పశు సంవర్ధక ఉపసంచాలకులు. చందక నరసింహులు ఆకస్మిక తనిఖీ చేశారు.స్థానికంగా జరుగుతున్న పశు సేవల గురించి పశువైద్యురాలు శిరీష ని అడిగి తెలుసుకున్నారు. తీవ్ర మందుల కొరత ఉన్నట్టు శిరీష తెలిపారు మందులు కొరత విషయాన్ని పరిశీలిస్తామని .రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమానికి నర్సీపట్నం సంయుక్త సంచాలకులు డా.రాంబాబుగారు,గొలుగొండ పశువైద్యులు డా.రమేష్ హాజరయ్యారు




# నాతవరంలో గౌరీ పార్వతి అమ్మవారి ఉత్సవం





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 17 అఖండ భూమి:** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గురువారం గౌరీ పార్వతి అమ్మవారి సంబరం ప్రారంభం జరిగింది ప్రతి ఏడాది కార్తీకమాసం ముందు వచ్చు పౌర్ణమికి గౌరీ పార్వతిని నిలుపుదల చేయడం ఆనవాయితీగా వస్తున్న సందర్భంలో గ్రామ పెద్దలు గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు తో అమ్మవారిని తీయడం జరిగిందని ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కరక అప్పలరాజు మాజీ తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ పారుపల్లి కొండబాబు అంకం రెడ్డి రాంబాబు జీవి రెడ్డి రాజబాబు పారుపల్లి కృష్ణవేణి శెట్టి లక్ష్మణమూర్తి గ్రామ పెద్దలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో పతకాల పంట

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(అఖండభూమి):** గోవాలో ఈనెల 14 నుండి 18 వరకు జరిగిన జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో కొత్తగూడెం నేతాజీ వ్యాయామశాలకు చెందిన వి మల్లేష్ మాస్టర్ 3 విభాగంలో 105 కేజీల కేటగిరీలో కాంస్య పతకం, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మహంతి వెంకట కృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ ) కు ఐదవ స్థానం కైవసం చేసుకున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో కూడా జిల్లా,రాష్ట్ర, జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో కూడా పోటీ చేసి సత్తా చాటినట్లు తెలిపారు.జిల్లా పవర్ లిఫ్టింగ్ వైస్ ప్రెసిడెంట్



డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మహంతి వెంకట కృష్ణాజి గతంలో జాతీయ స్థాయి పోటీలలో ఎనిమిది, తొమ్మిది స్థానాల నుంచి ఐదవ స్థానానికి రావటం చాలా గొప్ప విషయమని తెలిపారు.ఈ గెలుపొందిన క్రీడాకారులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బోగాల శ్రీనివాస్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ గుగులోత్ శోభనాయక్, ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్)ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పసగడ రాజేష్ , ఎర్రమల సీతారామిరెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు,రాజకీయ నాయకులు,పట్టణ ప్రముఖులు,గ్రీన్ భద్రాద్రి అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘం సేవకులు గాదె మాధవరెడ్డి తదితరులు అభినందించడం జరిగింది.

# పింఛన్ల సొమ్ము చెల్లించకుండా వెల్ఫేర్ అసిస్టెంట్ గైర్హాజరు

**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 17 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పింఛన్ల పంపిణీ అనంతరం మిగులు పింఛన్ల సొమ్మును సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు తిరిగి మండల పరిషత్తు కార్యాలయానికి అప్పగించాలి . కానీ పింఛన్ల పంపిణీ పూర్తయి 15 రోజులు గడుస్తున్నప్పటికీ మిగిలిన సొమ్ము ను ప్రభుత్వ ఖాతాకు చెల్లించకుండా ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారులకు కనిపించకుండా తిరుగుతున్నాడు. ఈ సంఘటన గొలుగొండ మండలం పాకలపాడు పంచాయతీలో జరిగింది మండలంలో పాకలపాడు సచివాలయ పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న అశోక్ గత నెల పింఛన్లు పంపిణీ చేయగా మిగిలిన 1,30,000 రూపాయల నగదును నేటికీ ప్రభుత్వ ఖాతాకు చెల్లించలేదు. దీనిపై మండల పరిషత్ పరిపాలన అధికారి సత్యనారాయణ పలుమార్లు అశోకు ఫోన్ చేసినా కొన్నిసార్లు బదులు చెప్పకపోవడమే కాకుండా , ఫోన్ తీసినప్పుడు సరియైన సమాధానం చెప్పకుండా దాటవేశాడు. చివరకు పరిపాలన అధికారి విసుకు చెంది మొదటి హెచ్చరికగా రెండు రోజుల్లో మిగులు పింఛన్ సొమ్మును ప్రభుత్వ ఖాతాకు చెల్లించి చలానాను తమకు అందించాలని అప్పగించాలని షోకాజు నోటీసును జారీ చేశారు. షోక్ కాజు నోటీసు జారీ చేసిన అనంతరం సదరు ఉద్యోగి అశోక్ కార్యాలయానికి ఫోన్లో అందుబాటులోనికి వచ్చి తనకు డెంగ్యూ జ్వరం వచ్చిందని అందు నిమిత్తం విశాఖపట్నంలో వైద్యం పొందుతున్నానని అందుకే నేటి వరకు సొమ్ము చెల్లించలేదని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పింఛన్ల రూపంలో అందిస్తున్న ప్రజాధనం అధికారుల స్వార్థం నిర్లక్ష్యం కారణంగా వారి విలాసాలకు ఉపయోగించుకుంటున్నారు. ప్రతినెల 3 లేక 4వ తేదీలతో పింఛన్లు పూర్తిచేసి మిగిలిన సొమ్మును వెంటనే వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రభుత్వ ఖాతాకు జమ చేసి ఆ చలానాలను మండల పరిషత్ పరిపాలన అధికారికి అందించాలి కానీ నేటి వరకు వెల్ఫేర్ అసిస్టెంట్ నుంచి మిగులు సొమ్ము ప్రభుత్వ ఖాతాకు చెల్లించకపోయిన ఇంకా ఆ ఉద్యోగిపై సరియైన చర్యలు తీసుకోకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులకు ఇలాంటి వెసులుబాట్లు ఇచ్చినట్లయితే మిగిలిన అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించే అవకాశం ఉంటుందని పలువురు అధికారులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా వ్యవహరించిన అశోక్ పై సరియైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై మండల పరిషత్ పరిపాలన అధికారి బివి సత్యనారాయణ ను వివరణ కోరగా,మిగిలిన పింఛన్ల సొమ్ము లక్ష 30 వేల రూపాయలను అశోక్ ప్రభుత్వ ఖాతాకు జమ చేయకపోవడం నిజమేనని, ఈ విషయంపై పలుమార్లు వివరణ కోసం తాను ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదని అన్నారు. రెండు రోజుల క్రితం కార్యాలయం నుంచి నోటీసు జారీ చేసిన వెంటనే ఆయన ఫోన్ చేసి తనకు రెండు రోజుల్లో సొమ్మును ప్రభుత్వ ఖాతాకు చెల్లిస్తానని తెలిపారు అన్నారు. సోమ్ము చెల్లించని పక్షంలో అతనిపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా దీపావళి షాపులు నిద్రమత్తు- మామూళ్ల మత్తులో అధికారులా.




**యానాం అక్టోబరు 19 (అఖండ భూమి):** యానాంలో దీపావళి హెూల్-సేల్ దుకాణాలు పట్టణ మధ్యలో నివాసాల మధ్య వ్యాపార-పెట్రోల్ బంకుల సముదాయాల వద్ద కోట్లాది రూపాయిల విలువ చేసే బాణాసంచా సామాగ్రి స్టాకులు పెట్టి అమ్మకాలు జరుపుతుండటంతో ఎప్పుడు ఏం-జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హెూల్ సేల్, తాత్కాలిక లైసెన్స్ షాపులు 36 నియోజకవర్గ పరిధిలో దీపావళి షాపులు వ్యాపారం కోసం హెూల్ సేల్ షాపులు-8, తాత్కాలిక లైసెన్స్ షాపులు -30కు అనుమతినిచ్చారు. ఈ నేపథ్యంలో వ్యాపారులంతా శివకాశి తదితర ప్రాంతాలనుంచి సుమారు రూ.60కోట్ల మేర బాణాసంచాను లారీల్లో తీసుకువచ్చి నివాసాల చెంత స్టాకు నిల్వ ఉంచారని దీనికి తోడు హెూల్-సేల్ షాపులు సైతం గత నెలరోజుల నుంచి నిర్వహిస్తున్నారని ఆవిధంగా కొన్ని దుకాణాలు యానాంలో నిత్యం కిటకిటలాడే వ్యాపారసముదాయాల మధ్య కె-జంక్షన్ సమీపంలో, మరికొన్ని పెట్రోలుబంకులకు చేర్చి,మరికొన్ని అపార్ట్మెంట్లు,పలు నివాసాల ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారని ఈ నేపథ్యంలో అధికసంఖ్యలో లారీల బాణాసంచా సరుకు అక్కడే నిల్వ ఉంచడంతో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని అధికారులను ప్రశ్నిస్తున్న స్థానికులు.

# భార్యాభర్తల మధ్య వివాదం మహిళ ఆత్మహత్య ప్రయత్నం



**అమలాపురం (అఖండభూమి):** అమలాపురం ఎస్ఎస్ నాయు డు లేఔట్ లో నివాసం ఉంటు న్న ఆదిమూలపు కనకమహా లక్ష్మి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. భార్యాభర్తల మధ్య వచ్చిన వివాదం ఆత్మ హత్యకారణమని తెలుస్తోంది. కనకమహాలక్ష్మి,ఆమె భర్త తాటిపాకలో బట్టల దుకాణం నిర్వహించారు.అయితే భాగ స్వాములు మధ్య వివాదం రావడంతో పెద్దల మధ్య ఫైనాన్షియల్ సెటిల్మెంట్ అయిందని.వారు ఆ మొత్తం ఇవ్వకపోవడంతో రుణభారం తో ఆమె ఆత్మహత్యకు పాల్ప డినట్టు తెలిసింది. అమలాపు రం పట్టణ ఎస్ఐ కిషోర్ సంఘటన స్థలం చేరుకుని ఆమెను శ్రీనిధి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# సర్వే జరిగిన గ్రామాల్లో నేటి నుండి గ్రామసభలు.మండల తహశీల్దార్ జె.రాములమ్మ

**వేపాడ,అక్టోబర్,17:**-మండలంలోని రీసర్వే జరిగిన గ్రామాలలో నేటి నుండి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని మండల తహశీసిల్దార్ జె.రాములమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా గ్రామాల్లో రిసర్వే పూర్తయిన భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్న యెడల రైతులు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చుని ఆమె తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు.



# ఎంపీపీ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



**వేపాడ,అక్టోబర్,17:**-మండలంలోని చిన గుడిపాల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో సి.హెచ్ సూర్యనారాయణ గురువారం ఆకస్మికంగా సందర్శించారు.అనంతరం పాఠశాలలో రికార్డులను పరిశీలించారు.పాఠశాల పరిసరాలను మరుగుదొడ్ల నిర్వహణను విద్యార్థుల అభ్యసన ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అధ్యాపకుల కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోజంకి రామానాయుడు,టిడిపి నాయకులు వేచలపు రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరి,పంచాయతీ కార్యదర్శి కన్నం నాయుడు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లీజు పేరిట మోసపూరిత భూ రిజిస్ట్రేషన్లు

## లబోదిబో మంటున్న కొండగంగుబూడి గిరిజనులు

## న్యాయం చేయాలని కోరుతూ తహశీల్దార్ కు వినతిపత్రం



**వేపాడ అక్టోబర్ 17:-** విశాఖ జిల్లా పెందుర్తి నివాసి వై.శ్రీనివాసరావు(ఎల్ ఐసి) అనే వ్యక్తి మా భూములను లీజు పేరిట మోసపూరిత రిజిస్ట్రేషన్లు చేసుకొని మోసం చేశారని మండలంలోని కొండగంగుబూడి పంచాయతీకి చెందిన 13మంది గిరిజనులు గురువారం మండల తహశీల్దార్ జె.రాములమ్మకు వినతి పత్రం సమర్పించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ ఎల్ బి దుక్కు చొరవతో సుమారు రెండు వందల ఎకరాల డిపట్టా భూములను గిరిజనులకు మంజూరు చేయగా అప్పటి నుంచి తాము ఆ భూముల్లో తోటలు పెంచుకుంటూ జీవనాధారం పొందుతున్నామన్నారు. భూబ్రోకరు వై.శ్రీనివాసరావు మమ్ములను నమ్మబలికి లీజు పేరిట మాట్లాడి మాకు తెలియ కుండానే భూముల రిజిస్ట్రేషన్ చేయించి మోసం చేసినట్లు గుర్తించామన్నారు. ఈ భుకుంభకోణానికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్యాక్రాంతమైన మా గిరిజనుల భూములను, రికార్డులను పరిశీలించి మోసం జరిగినట్లు గుర్తించి తప్పుడు రిజిస్ట్రేషన్ లు చేసిన ఎస్ కోట సబ్ రిజిస్ట్రార్ ను వెంటనే సస్పెండ్ కూడా చేసినప్పటికీ మాకు మాత్రం ఇంకా న్యాయం జరగలేదని గిరిజనులు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాధు స్వీకరించిన మండల తహశీల్దార్ రాములమ్మ మాట్లడుతూ మీరు నాకు సమర్పించిన ఫిర్యాదును పూర్తిగా పరిశీలన జరిపి నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలపై తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు సారథ్యంలో ఫిర్యాధు దారులు సార దేముడు, పడిశెట్టి గడ్డిష్, గార నాగరాజు, కేదాటి అప్పలకొండ, పడిశెట్టి రమేష్, కేదాటి నూకరాజు, షేక్ రాము, ఎస్ వెంకటరావు, కె. రమేష్, కేదాటి సత్తిబాబు, కృష్ణ, సింహాద్రప్పడు తదితరులున్నారు.

## వారసత్వ (కారుణ్య) నియామకం

# ఉద్యోగాలు పునరుద్ధరించాలి..

## డా.గుమ్మ తనూజరాణి .ఎంపి

**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 17. (అఖండ భూమి ):** విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ బిఎంఎన్ హరేంధీర ప్రసాద్ ని నేడు మహారాణిపేట కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని ఇదివరకు మరణించి ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబీకులకు అర్హత మేరకు ప్రభుత్వ ఉద్యోగం (కారుణ్య నియామకం) కల్పించాలని కోరుతూ నేడు వినతిపత్రం సమర్పించిన అరుకు పార్లమెంట్ సభ్యురాలు డా.గుమ్మ తనూజరాణి ఈ విషయమై స్పందించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో కారుణ్య నియామకాలు నియమిస్తామని తెలిపారని ఆమె తెలిపారు.అరుకు ఎంపీతో పాటు వైసిపి పార్టీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తడబారికి సురేష్ కుమార్ ఉన్నారు.

# టిడిపి హయాంలోనే గ్రామాల అభివృద్ధి





**క్రిష్ణగిరి అక్టోబర్ 17 ( అఖండ భూమి):** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి బాట పడతాయని చిట్యాల గ్రామ సర్పంచ్ రాజు గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దొడ్డి ,చిట్యాల, సిహెచ్ ఎర్రగుడి గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గ్రామపంచాయతీ లకు కేంద్రం కేటాయించిన నిధులను తన సొంత పథకాలకు వినియోగించుకోవడం తో గ్రామ సర్పంచులు గ్రామ అభివృద్ధి కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సిసి రోడ్లు మౌలిక సదుపాయాల నిర్వహణకు నిధులు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్ పి ఆర్ ఏ ఈ జాకీర్ హుస్సేన్ ఏపీవో నాగ సులోచన శేఖర్ గౌడ్ సురేష్ చందు కార్తీక్ ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559